# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

మంగళవారం 30, మే 2023 | 16 పేజీలు




## వైభవోపేతంగా దశాబ్ది వేడుకలు నిర్వహించాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతికుమారి

16లో...



2లో..

# ఆగని.. స్మగ్లింగ్

**పుష్ప సినిమా తరహాలో గంజాయి రవాణా**

**-స్మగ్లర్‌ల ఎత్తులకు చెక్ పెట్టిన పోలీసులు**

**-రూ.1 కోటి విలువ గల గంజాయి పట్టివేత**

**-వివరాలు వెల్లడించిన ఏఎస్పీ పరితోష్ పంకజ్**

భద్రాచలం, ప్రభాతవార్త : సినిమా తరహాలో గంజాయి రవాణా చేస్తున్న దృశ్యం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. పుష్ప సినిమాలో ఎర్రచందనంను అక్రమ రవాణా చేయడానికి హీరో పాల వ్యాన్‌లో ట్రక్కును సగభాగం చేసి పై భాగంలో పాలు, కింది ట్రక్కు భాగంలో ఎర్రచందనం దుంగలు పెట్టి పోలీసుల కళ్ళు కప్పి అక్రమ రవాణా చేసిన విధానం గంజాయి స్మగ్లింగ్ ప్రబుద్ధులను మరింత ఆకట్టుకుని ఒక కొత్త ఐడియాను సృష్టించారనే చెప్పాలి.



2లో..

## ఏడాదికి రెండు సార్లు..

# జాబ్ మేళా

**అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత నాది**

**నిరుద్యోగుల మోముల్లో చిరునవ్వే నా లక్ష్యం..**

**భారీ జాబ్ మేళాలో పొంగులేటి**

**21వేల మందికి పైగా అభ్యర్థుల రిజిస్ట్రేషన్లు**

**15వేల మందికి పైగా అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు**

ఖమ్మం, ప్రభాతవార్త

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తనదేనని ఇందుకోసం ప్రతి ఏడాది ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జాబ్‌మేళాలను నిర్వహిస్తామని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. 120కి పైగా కంపెనీల ద్వారా 10వేలకు పైగా ఉద్యోగాలను నిరుద్యోగులకు ఇప్పించేందుకు ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళా కార్యక్రమానికి విశేష స్పందన

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ



16లో..









## అధికారులు సమన్వయంతో దశాబ్ది వేడుకలు నిర్వహించాలి

కలెక్టర్, పోలీస్ కమిషనర్



8లో..



## మంత్రి నియంత వైఖరి మార్చుకోవాలి

విలేకరుల సమావేశంలో పొంగులేటి అనుచరులు

2లో..




# ఆగని స్మగ్లింగ్

(మొదటి పేజీ తరువాయి..)



వివరాలలోకి వెళితే .. భద్రాచలం పట్టణ ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎప్పటిలాగానే భద్రాచలంలోని ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, ఛత్తీస్‌ఘడ్‌కు రహదారి అయిన కూనవరం రోడ్డులోని సీఆర్‌పీఎఫ్ క్యాంపు వద్ద వాహనతనిఖీలు నిర్వహించసాగారు. అనుమానాస్పదంగా అటుగా ఒక ట్రాక్టర్ వస్తుండగా దానిని ఆపి తనిఖీ చేశారు. ట్రాక్టర్‌లో ఏమీ లేదు. కానీ పోలీసులకు వెడల్పు వైశాల్యంలో అనుమానం రాగా ట్రాక్టర్ ట్రక్కును క్షుణ్ణంగా పరిశీలించి ట్రాక్టర్ రేకును తొలగించగా అసలు విషయం బట్టబయలైంది. ట్రాక్టర్ ట్రక్కుకు మరో రేకును కొంచెం ఎత్తులో పెట్టి వెల్డింగ్ చేసి ఆ మధ్యలో గంజాయి ప్యాకెట్లను పెట్టి గంజాయి రవాణాకు తెగబడ్డారు. వ్రైఅంత ఇంత కాదు ఏకంగా 485 కేజీల గంజాయి. దీంతో పోలీసులు ట్రాక్టర్‌ను, డ్రైవర్,అతని సహాయకుడిని అదుపులోకి తీసుకుని స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ విషయమై ఏఎస్పీ పరితోష్ పంకజ్ వివరాలు వెల్లడిస్తూ నిందితులను విచారించగా .. ఆంధ్ర, ఒడిస్సా సరిహద్దులలో గల మల్కన్‌గిరి వద్ద నుండి కరీంనగర్‌కు భద్రాచలం మీదుగా



గంజాయిని తరలిస్తున్నారని, పట్టుబడ్డ ఇద్దరు రఘునాథ్, రబీంద్రలుగా గుర్తించడం జరిగిందని, మరో ఆరుగురు కూడా ఈ అక్రమ గంజాయి తరలింపులో భాగస్వాములుగా ఉన్నారని విచారణలో తేలిందని వెల్లడించారు. ఒక్కొక్క గంజాయి ప్యాకెట్ 5 కేజీల బరువు ఉంటుందని, మొత్తం 97 ప్యాకెట్లు ఉన్నాయని మొత్తం 485 కేజీలు కాగా వీటి విలువ సుమారు కోటి రూపాయలు ఉంటుందని తెలియజేశారు. ఇట్టి గంజాయి తరలింపుకు ట్రాక్టర్ ట్రక్కుకు రహస్య ఛాంబర్‌ను ఏర్పాటు చేసుకుని పలుమార్లు విజయవాడ, గుంటూరు, కరీంనగర్‌లలో అమ్మినట్లుగా తెలిపారు. భద్రాచలం టౌన్ సీఐ నాగరాజురెడ్డి కేసు నమోదు చేసి ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలియజేశారు.

## ఏడాదికి రెండు సార్లు జాబ్‌మేళా

(మొదటి పేజీ తరువాయి..)

లభించింది. ఈ జాబ్‌మేళాకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన జ్యోతి ప్రజ్వలన అనంతరం ఏర్పాటుచేసిన సభా కార్యక్రమంలో మాట్లాడారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో తీవ్రమైన సమస్యలు పేరుకుపోయాయన్నారు. అన్ని వర్గాల వారిని సీఎం కేసీఆర్ తన మాటలతో మభ్యపెట్టారని తెలిపారు. ప్రధానంగా ఇంటికో ఉద్యోగం ఇస్తానని మోసం చేశారన్నారు. ఎన్నికల ముందు మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వేస్తున్నారన్నారు. ఇది ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. రాష్ట్రంలో లక్షలాది ఉద్యోగ ఖాళీలు ఉంటే నామ మాత్రపు ఖాళీలను భర్తీ చేసేందుకు టీఎస్‌పీఎస్సీ ఉద్యోగ నోటిఫికేషన్ వేశారన్నారు. మళ్లీ అందులోనూ పింక్ కలర్ షర్ట్ వేసుకున్న తరుపు వారికి ఉద్యోగాలను ఇప్పించేందుకు పేపర్‌ను లీకేజీని చేయించారని విమర్శించారు. మూడు నెలలు గడుస్తున్నా నిందితులపై ఇంత వరకు చర్యలు లేవన్నారు. సిట్టింగ్ జడ్జిచే లేదా సీబీఐచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తినీ తినక కష్టాలు పడుతూ తల్లిదండ్రులు వారి పిల్లలను చదివిస్తే వారి ప్రతిభకనుగుణంగా ఉద్యోగాలను కేటాయించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి పేపర్ లీకేజీ చేయించడం దురదృష్టకరం అన్నారు. టీఎస్‌పీఎస్సీ పరీక్ష రాసిన ప్రతి ఒక్క నిరుద్యోగ యువత అకౌంట్లో లక్ష రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరికి నిరుద్యోగ భృతి నెలకు రూ.3వేలు ఇవ్వాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాకుండా వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నైతే ఖాళీలు ఉన్నాయో వాటన్నింటినీ భర్తీ చేసేందుకు కావాల్సిన నోటిఫికేషన్లు వేసి నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగుల ఆశలను, ఆశయాలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ మెగా జాబ్‌మేళాలో 21వేల మందికి పైగా అభ్యర్థులు రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారన్నారు. సుమారు 15వేల మందికి పైగా అభ్యర్థులు ఈ ఇంటర్వ్యూలకు హాజరుకానున్నారన్నారు. హాజరైన ప్రతి ఒక్కరికీ అర్హత ఆధారంగా అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇప్పిస్తామన్నారు. రూ.15వేలు మొదలుకొని రూ.65వేల వరకు నెలసరి వేతనాలు చెల్లించే కంపెనీలు ఈ జాబ్‌మేళాలో పాల్గొంటున్నాయన్నారు. చెవిటి, మూగ, వికలాంగులు, ట్రాన్స్‌జెండర్లు మొదలగు వారికి ప్రత్యేక ప్యాకేజీ లతో జాబ్‌లు ఇప్పించేందుకు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నా రు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ మాజీ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, డీసీసీబీ డైరెక్టర్లు తుళ్లూరి బ్రహ్మయ్య, పూకంటి గోపాలరావు, జారె ఆదినారాయణ, డాక్టర్ కోట రాంబాబు, విజయబాయి, నారపోగు వెంకట్, రైట్ చాయిస్ మెండెం కిరణ్‌కుమార్, కొత్త జగన్ తదితరులు ఉన్నారు.

## మంత్రి నియంత వైఖరి మార్చుకోవాలి

**దళిత యువకుడిని రోడ్డుపై చితకబాదడం ప్రజాస్వామ్యమా?**

**గత ప్రభుత్వాల్లో ఇలాంటి సంఘటనలు చూడలేదు**

**భావ ప్రకటన చేసిన వారిపై దాడులు ఎంతవరకు సమంజసం**

**తీరుమార్చుకోకపోతే తిరుగుబాటు తప్పదు**

**విలేకరుల సమావేశంలో పొంగులేటి అనుచరులు**



ఖమ్మం, ప్రభాతవార్త

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎంతో మంది మంత్రులను, కేంద్ర మంత్రులను చూశామని, కానీ పువ్వాడ అజయ్‌కుమార్ లాంటి నియంత, రాచరికపు, అప్రజాస్వామిక మంత్రిని తాము ఎన్నడూ చూడలేదని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు అన్నారు. దళిత యువకుడు అని కూడా చూడకుండా నడిరోడ్డుపై వారి అనుచరులచే చితకబాదించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా అజయ్‌కుమార్ నియంత వైఖరి మార్చుకోకపోతే రానున్న కాలంలో తిరుగుబాటు తప్పదని మంత్రి అజయ్‌ని హెచ్చరించారు. ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య, రాష్ట్ర మహిళా నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్ తదితరులు మాట్లాడారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పొంగులేటి పిలుపు మేరకు ఖమ్మంలో జరిగిన వేడుకల్లో పాల్గొనేందుకు పాల్వంచ నుంచి ఖమ్మం వచ్చిన శీనన్న అభిమాని, దళిత యువకుడు చీకటి కార్తిక్‌ను బీఆర్ఎస్ మూకలు దాడికి పాల్పడడం సరైంది కాదన్నారు. చీకటి కార్తీక్‌ను నడిరోడ్డుపైనే హత్య చేసే ప్రయత్నం సదరు బీఆర్ఎస్ నాయకులు చేశారన్నారు. పోలీసుల సమక్షంలోనే దాడి జరగడం శోచనీయమన్నారు. తనపై హత్య ప్రయత్నం జరిగిందని వాపోతూ బాధితుడు ఫిర్యాదు చేస్తే కనీసం పోలీసులు కేసు నమోదు చేయకపోవడం బీఆర్ఎస్ అరాచక పాలనకు అద్దం పడుతుందన్నారు. వెంటనే కేసును సుమోటోగా స్వీకరించి దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలోనూ ఖమ్మం నగరానికి చెందిన దళిత యువకుడు తేళ్లూరి రామకృష్ణ, గిరిజన నాయకుడు బోడా శ్రావణ్ కుమార్‌పై బీఆర్ఎస్ కార్యకర్తలు దాడికి పాల్పడితే ఇంతవరకు వారిపై చర్యలు శూన్యమన్నారు. రోజురోజుకీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎదుగుతున్న తీరును సహించలేకే మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో పాటు జిల్లాలోని ఇతర బీఆర్ఎస్ నేతలు ఇలాంటి దుశ్చర్యలను ప్రోత్సహిస్తున్నారన్నారు. తమ నాయకుడు పొంగులేటి అన్నట్లు అధికారం ఎవరబ్బ సొత్తూ కాదు అనే విషయాన్ని ఇప్పటికైనా బీఆర్ఎస్ నేతలు గుర్తెరగాలన్నారు. మధిరలోనూ పొంగులేటి కార్యాలయంపై దుండగులు దాడి చేయడం అమానుషమన్నారు. తాము శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా రాజకీయ విమర్శలు మాత్రమే చేస్తూ వస్తున్నామన్నారు. మంత్రి అజయ్‌కుమార్ తీరు ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. తరువాత జరిగే సంఘటనలకు తాము బాధ్యత వహించలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి అనుచరులు పూకంటి గోపాలరావు, డాక్టర్ కోట రాంబాబు, విజయబాయి, మందడపు తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం.. జాప్యం శాపమైన ఓ రైతు వ్యథ

**అన్ని హక్కులున్నా భూమి దున్ను కోలేని పరిస్థితి**

**ఫిర్యాదు చేస్తే పట్టించుకోని పోలీసులు**

**ఏండ్లు గడిచినా హద్దులు నిర్ణయించని రెవెన్యూ**

కొణిజర్ల, ప్రభాతవార్త

తన తాతల తండ్రుల నుంచి వారసత్వంగా వచ్చిన భూమిని అనేక దశాబ్దాల పాటు సాగు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకున్నారు. మూడేళ్ల క్రితం తన పొలం పక్కన ఉన్న కొందరు హద్దుల్లో తేడా వచ్చిందంటూ పంచాయతీ పెట్టారు. భూ హక్కుల పరంగా బలంగా ఉన్న రైతు శారీరకంగా బలహీనుడు కావడంతో పక్క రైతును ఎదిరించలేకపోయారు. పొలం దున్నుకుందామని వెళితే గుంపులు గుంపులుగా వచ్చి సదరు రైతు భార్యాభర్తలను చితకబాదినా పోలీసులు కేసు నమోదు చేసుకోవడం తప్ప ఇంత వరకు ఎవరిపైనా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. నాలుగేళ్లుగా పొలం బీడుగా మారడంతో ఇద్దరమ్మాయిలతో తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న పొలం కాస్తా బీడు పడడంతో రెవెన్యూ, పోలీస్ అధికారుల చుట్టూ తిరిగి కాళ్లు.. వేళ్లు పడ్డా ఫలితం లేకపోయింది. తమ కుటుంబానికి ఆత్మహత్యే శరణ్యమంటున్న ఈ సమస్య వివరాల్లోకి వెళ్తితే..

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం రామయంద్రాపురం గ్రామానికి చెందిన వడ్లమూడి వెంకటేశ్వరరావు అనే రైతు గుబ్బగుర్తి రెవెన్యూ పరిధిలోని 228/2/అ, 229/5/అ, 229/9/1 సర్వే నెంబర్లలలో ఐదెకరాల ఐదు కుంటల భూమి ఉంది. ఈ భూమి తాతల తండ్రుల నుంచి వారసత్వంగా వచ్చింది. నిజాం కాలంలోనే ఈ భూమికి చెందిన హక్కు పత్రాలను పొందారు. సరిగ్గా నాలుగేళ్ల క్రితం పక్కన ఉన్న రైతులు తమ భూమి కొంత కలిసిందని అడ్డు తగిలారు. ఈ కుటుంబానికి చెందిన అంకాలు శ్రీలక్ష్మి వీఆర్ఏగా ఉండడంతో రెవెన్యూ అధికారులు ఆమె చెప్పిందితప్ప మరొకటి చేయడం లేదు. వెంకటేశ్వరరావు తహశీల్దార్‌ను కలిసినప్పుడల్లా భూమి నీదే దున్నుకుపో అంటున్నారు. భూమి దున్నుకునేందుకు వెళితే దాడి చేస్తున్నారు. ఇప్పటి వరకు పలు మార్లు దాడి చేయగా మూడు సార్లు పోలీసులు కేసు నమోదు చేశారు కానీ ఎవరినీ అరెస్టు చేయలేదు. ఒకసారి పోలీసుల ముందు వెంకటేశ్వరరావు ఆయన భార్య పద్మపై దాడి చేసినా ఎవరిపైనా చర్యలు తీసుకోలేదు. పోలీస్ అధికారులను కలిసి విజ్ఞప్తి చేసిన ప్రతిసారీ అంకాలు కుటుంబ సభ్యులను పిలిపించడం ఆ భూమి జోలికి వెళ్లవద్దని చెప్పడం తప్ప ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

నాలుగేళ్లుగా ఉన్న భూమి కాస్తా బీడుగా మారటం ఇతర ఆదాయ వనరులు లేకపోవడంతో ఇద్దరమ్మాయిలతో ఆ కుటుంబం ఇబ్బంది పడుతుంది. హద్దులు మారితే నా భూమి నాకు చూపించండని వేడుకుంటున్నా రెవెన్యూ యంత్రాంగం స్పందించడం లేదు. న్యాయస్థానం ఇంజక్షన్ ఆర్డర్(నిషేధ ఉత్తర్వు)తో పాటు సర్వే చేసి వెంకటేశ్వరరావుకు భూమిని స్వాధీనపర్చాలని ఆదేశించినా ఫలితం లేకపోయింది. ఉన్నతాధికారులు తగు పరిశీలన చేసి భూ సమస్యను పరిష్కరించాలని రైతు వెంకటేశ్వరరావు కోరుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ పోలీస్ అధికారులు స్పందించి ఈ ఏడాదైనా భూమి దున్నుకునేందుకు అవకాశం కల్పించాలని కోరుతున్నాడు.

## షెడ్డును తొలగించిన అధికారులు

**- వార్త కథనంపై స్పందించిన తహసీల్దార్**

**- ప్రభుత్వ స్థలం అంటూ బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడి**

చంద్రుగొండ, మే 29 - ప్రభాతవార్త:



చంద్రుగొండ మండల కేంద్రంలో సాయికృష్ణ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిని అక్రమాల అరకోటికి అమ్మినట్లు అనే శీర్షిక సోమవారం వార్తా పత్రికలో ప్రచురితం అయిం ది. ఈ కథనానికి స్థానిక తహసీల్దార్ రవికుమార్ స్పందించారు. సోమవారం ఉదయం తమ సిబ్బందితో ప్రభుత్వ స్థలంలో నిర్మించిన షెడ్డును తొలగించారు. త్వరలోనే ఈ స్థలంలో ప్రభుత్వ భూమి అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములు క్రయ విక్రయాలు జరిగినట్లు తెలిస్తే అమ్మిన వారు కొన్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. అదే విధంగా ఆ భూమిని స్వాధీనం పర్చుకుంటా మన్నారు. ఈ మధ్యకాలంలో బంక్ చుట్టుపక్కల కొందరు భవనాలు నిర్మించుకొని దొంగ ఇంటి నంబర్లు తీసుకొని విద్యుత్ మీటర్లు తీసుకున్నట్లు తెలుస్తుంది. బంక్ చుట్టుపక్కల ప్రభుత్వ భూముల్లో నిర్మించిన ఇండ్లకు తప్పుడు ఇంటి నంబర్లతో విద్యుత్ మీటర్లు తీసుకున్నట్లు తేలితే వారికి సహకరించిన అధికారులపై ఉన్నత అధికారులకు నివేదిక పంపించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# పట్టణ ఆత్మీయ సమ్మేళనానికి కదిలొచ్చిన కార్యకర్తలు

### - మంత్రి పువ్వాడ హాజరు
### - బతుకమ్మ ఆటపాటలలో పాల్గొన్న ఎమ్మెల్యే హరిప్రియ

*ఇల్లెందు, ప్రభాతవార్త :*

బీఆర్ఎస్ ఇల్లెందు పట్టణ ఆత్మీయ సమ్మేళనం సోమవారం రాత్రి ఇల్లెందు పట్టణంలోని జేకే కాలనీలోని సింగరేణి పాఠశాల



క్రీడా మైదానంలో జరిగింది. ఆత్మీయ సమ్మేళనానికి పట్టణ ప్రజలతో పాటు



నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు కదలి వచ్చారు. పట్టణంలోని పలు వార్డుల నుంచి ఊరేగింపుగా సభా ప్రాంగణానికి తరలిరాగా, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. మంత్రి పువ్వాడ ద్విచక్ర వాహనంపై వచ్చారు. ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పార్టీ ఆడపడు చులతో బతుకమ్మ ఆట పాటలో పాల్గొని ఉత్తే జాన్ని ఇచ్చారు. మంత్రి పువ్వాడ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలు ప్రజలకు తెలుసని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పదికి పది గెలిచి తీరుతామన్నారు. కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండి గాల రాజేందర్, డీసీసీబి ఛైర్మన్, జెడ్పీ వైస్ ఛైర్మన్ మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌తో పాటు



పట్టణంలోని 24 వార్డుల కౌన్సిలర్లు, వివిధ మండ ాలాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి రావాణా సౌకర్యం కల్పిస్తున్నాం - చిరుమర్తి

*నార్కట్‌పల్లి, మే 29 ప్రభాతవార్త*

ప్రతి గ్రామానికి పట్టణాలతో రవాణా పరంగా అనుసంధానం అది కూడా నాణ్యమైన రహదారులతో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.5.30 కోట్ల వ్యయంతో



చిట్యాల నుండి జువ్విగూడెం, వని పాకల, మాండ్ర, తిరుమలగిరి గ్రామాల మీదుగా షాపల్లి వరకు ఆర్ అండ్ బి బిటి రోడ్డు మరమ్మత్తు పనులలో భాగంగా సోమవారం జువ్విగూడెం గ్రామపరిధి వరకు 85 లక్షల వ్యవయంతో చేపట్టననున్న సిసి రోడ్డు పనులకు ఆయన జడ్పీ ఛైర్మన్ బండ నరేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.ప్రతి గ్రామంలో కూడా నాణ్యమైన రోడ్లను వేసి ప్రజలకు సౌకర్యవంతంగా అభివృద్ధి పథంలో నడపడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని వారు అన్నారు. నియోజక వర్గం మొత్తంలో కూడా సిసి రోడ్డు లేని కాలనీలు ఎక్కడా లేవని ఆయన అన్నారు.కార్యక్రమంలో ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి,స్థానిక సర్పంచ్ సూదిరెడ్డి ప్రేమలత, తిరుమలగిరి సర్పంచ్ బోడ యల్లమ్మ శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, చిట్యాల మార్కెట్ ఛైర్మన్ ఆదిమల్లయ్య,ఎంపిడిఓ యాదయ్య, డిఈఈ మిర్జా బేగ్, ఏఈఈ ఉప్పల సంతోష్, గ్రామస్థులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలి

*నార్కట్‌పల్లి, మే 29 ప్రభాతవార్త*



ప్రజలకు ఎన్నో విధాలుగా సలభ్యంగా ఉండడమే కాకుండా అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కించే విధంగా స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఎంతో కృషి చేసి మంజూరు చేయించిన రోడ్డు విస్తరణ పనులను ఆయన సోమవారం పరిశలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విస్తరణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.విస్తరణ పనులను పూర్తి చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి మున్సిపాలిటీలకు ధీటుగా నార్కట్‌పల్లి మండల కేంద్రాన్ని తీర్చిదిద్దాలని ఆయన అధికారులు మరియు కాంట్రాక్టర్లకు సూచించారు.ఏఈఈ ఉప్పల సంతోష్ మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు స్వచ్ఛందంగా తమకు సహకరించాలని, తమ తమ స్థలాలను ఖాళీ చేయాలని, ఉన్న స్థలాన్ని తమకు అనుకూలంగా పునర్ నిర్మించుకుని అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి,డిఈఈ మిర్జా బేగ్, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పల్లెకు అభివృద్ధి ఫలాలు: ఎమ్మెల్యే చిరుమర్తి





*చిట్యాల రూరల్, మే 29 ప్రభాతవార్త*

నియోజకవర ్గంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందు తున్నాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలం లోని వనిపాకల గ్రామం నుండి నార్కెట్‌పల్లి మండలం జువ్విగూడెం వరకు రూ. 5.30 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు మరమ్మత్తు పనులకు ఆయన సోమవారం వనిపాకలలో శంఖుస్థాపన చేసి మాట్లాడారు. అనంతరం సీఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వనిపాకల గ్రామానికి చెందిన 1వ, 7వ వార్డు సభ్యులు కట్టంగూరి సతీష్, శివకోటి సతీష్ యాదవ్‌లతో పాటు నాయకులు దుర్గం శ్రీశైలం, మేడి నరేష్, లింగస్వామి, దుర్గం మంగమ్మ, నడింపల్లి సత్తమ్మ బిఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, సర్పంచ్ మేడి లింగమ్మ నర్సింహ, ఉపసర్పంచ్ చాపల సతీష్, నాయకులు కర్నాటి ఉప్పల్‌రెడ్డి, ఏళ్ల సత్య నారాయణరెడ్డి, మేడి ఉపేందర్, ఆవుల నర్సింహ, జనిగే దివ్య, పీకే వేణు, యాదయ్య, కిరణ్, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఆటో ఫల్టీ కొట్టి మహిళ మృతి



*వైరా, మే29,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలో సోమవారం సమీపంలో వైరా రిజర్వాయర్ కుడి కాల్వ వదనద అదుపుతప్పి ఆటో పల్టీ కొట్టి కాల్వలో పడిన సంఘటన చోటు చేసుకుంది. కొణిజర్ల మండల చిన్న మునగాల నుంచి పెళ్లి షాపింగ్‌కి ఆటోలోవైరా వస్తున్న కార్యక్రమంలో గేదెను తప్పించబోయి అదుపుతప్పి కాల్వలో పడిపోయింది. దీంతో ఆటోలో ఉన్న నాగేంద్రమ్మ(55)కు తీవ్ర గాయాలు కావడంతో ఖమ్మం హాస్పిటల్‌కి తరించారు. అక్కడ చికిత్స పొందుతూ నాగేంద్రమనమ మృతి చెందింది. ఈ ప్రమాదంలో ముగ్గురిని 108 ద్వారా బ్లూకోడ్ పోలీసులు హాస్పిటల్‌కు తరలించారు. వారు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### రోడ్డు ప్రమాదంలో విద్యార్థి దుర్మరణం

*మధిర,మే29ప్రభాతవార్త*



మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామ శివారు మూలమలుపు వద్ద సోమవారం కారు మోటారు సైకిల్‌ను ఢీకొన్న సంఘటనలో మహాదేవ పురం గ్రామానికి చెందిన మర్సకట్ల అభిషేక్(16) మృతిచెందాడు. మూలమలుపు వద్ద కారు ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని తప్పించే ప్రయత్నంలో వేగంగా ఢీకొనడంతో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న అభిషేక్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఇతన్ని హుటాహుటీన మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్సపొందుతూ మృత్యువాతపడ్డాడు. మధిర పట్టణ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

### 27 ఏళ్లకు కలుసుకుని... జ్ఞాపకాలను గుర్తు చేసుకుని



*చిట్యాల రూరల్, మే 29 ప్రభాతవార్త*

వారంతా కలిసి చదువుకున్నారు... చదువు పూర్తి అయిన తరువాత విడిపోయి 27 ఏళ్లకు ఒక్కచోట కలుసుకుని నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. ఉరుమడ్ల గ్రామంలో 1995-96 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం బిఎన్‌రెడ్డి గార్డెన్స్‌లో కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చారు. నాడు తమకు పాఠాలు భోదించిన ఉపా ధ్యాయులు రంగరాజు లక్ష్మీనర్సింహరావు, నారాయణరావు, రాంప్రసాద ్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలను అందజేశారు. నాటి తరగతి గదుల్లో చేసిన అల్లరి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉదయం ను ండి సాయంత్రం వరకు ఉత్సాహంగా గడిపారు. ఒకరికొకరు పరస్పరం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎంపిటిసి పెద్దబోయిన సత్తయ్య యాదవ్, ఏరుకొండ నర్సింహ, సుంకరబోయిన నర్సింహ, ఎల్లంకి లింగస్వామి, వనమాల రమేష్, పాలకూరి నర్సింహ, బొడ్డు శ్రీను, పాకాల మల్లేష్, మెరుగు లింగ స్వామి, పల్లపు రాములు, ఫవీన్, సరోజ, జుబేదా, పద్మ పాల్గొన్నారు.




# కామర్స్ లెక్చరర్ పోస్టు కొరకు ధరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణం నందు గల తెలంగాణ మైనార్టీ బాలుర కళాశాల నందు కామర్స్ లెక్చరర్ పోస్టు భార్తీ చేయుటకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రమేష్‌లాల్ హట్కార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఎం.కమ్ కామర్స్, బి.ఈడీ విద్యార్హత కలిగి ఉండి, కనీసం నాలుగు సంవత్సరాల అనుభవంతో ఆంగ్ల మాధ్యమంలో బోధించి ఉండాలని తెలిపారు. అభ్యర్థులు తమ ధరఖాస్తులను బయో డెటాతో పాటు విద్యార్హత నకలు, అనుభవం సర్టిఫికెట్ నకలు, ఆధార్ కార్డు నకలు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలను జిల్లా కలెక్టర్ భవన సముదాయములో గల జిల్లా మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో గానీ లేదా నేరుగా కళాశాలలో గానీ ఈ నెల 30 నుండి జూన్ 3వ తేదీ వరకు పనిదినాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు సమర్పించాలని సూచించారు. వివరాలకు 6300708074, 8639270155, 8897755453 ఫోన్ నెంబర్‌లను సంప్రదించాలని అన్నారు.

# ఘనంగా టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



భారత స్వతంత్ర ఉద్యమ పోరాటాల స్ఫూర్తితో 1944లో ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడి ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఏపిటిఎఫ్)గా అనేక పోరాటాలు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్)గా ఆవిర్భవించి నేటికి తొమ్మిది సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా టిపిటిఎఫ్ భద్రాచలం కార్యాలయం ముందు ఉపాధ్యా దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి టిపిటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మునిగడప రామాచారి మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు, విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమం, ప్రధాన లక్ష్యాలుగా కామన్ స్కూల్ సిస్టం కొరకు నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని, ప్రతి సంవత్సరం బడ్జెట్ కేటాయింపులు విద్యారంగానికి తగ్గడమే అందుకు నిదర్శనమని, రాజకీయ పార్టీలు వచ్చే ఎన్నికలలో వారి వారి ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగ అభివృద్ధికి సంబంధించిన అంశాలను పొందుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి.రాజు, కె.ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

## -పోలీసుల అదుపులో నిందితులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు పోలీసు సిబ్బంది సోమవారం వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా చర్ల నుండి అక్రమంగా వాహనంలో పశువులు తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వాహనంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న 27 పశువులను ఏడుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నిందితులపై దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా నిందితులందరూ వరంగల్ జిల్లా ఖానాపురం మండలానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు. పట్టుకున్న పశువులను పాల్వంచ గోశాలకు తరలించారు.

# రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఖమ్మం పట్టణానికి చెందిన ఉపాధ్యాయుల ఉమా సుందరి రూ.1,01,116లను దేవస్థానం అధికారులకు అందజేశారు. సోమవారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన ఈమె ఆదర్శనానంతరం ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.



# గుడ్ల శివరావు స్ఫూర్తితో ఉద్యమించాలి

## -ఘనంగా గుడ్ల శివరావు 11వ వర్ధంతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



సీపీయం పార్టీ నాయకుడు గుడ్ల శివరావు స్ఫూర్తితో కార్యకర్తలు ఉద్యమించాలని సీపీయం పార్టీ నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, యలమంచి రవికుమార్‌లు పిలుపునిచ్చారు. గుడ్ల శివరావు 11వ వర్ధంతిని లక్ష్మీనగరం గ్రామశివారులో ఉన్న యలమంచి సీతారామయ్య, గుడ్ల శివరావు స్థూపాల వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీయం పార్టీ జెండాను ఆవిష్కరించి గుడ్ల శివరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. గుడ్ల శివరావు ఆశయాలను కార్యకర్తలు గుర్తించాలని, పేద ప్రజల కోసం శివరావు ఎనలేని సేవలు చేశారని సీపీయం పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేశారని 2012 మే 29న వలస ఆదివాసీ గ్రామంలో భూ సమస్య పరిష్కారం కోసం వెళ్ళి వడదెబ్బ తగిలి మృతిచెందడం మృతిచెందడం సీపీయం పార్టీకి తీరని లోటని వారన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య, యలమంచి వంశీకృష్ణ, యలమంచి శ్రీనుబాబు, కొర్సా చిలకమ్మ, మర్మం సమ్మక్క, మహ్మద్‌భేగ్, గుడ్ల సాయిరెడ్డి, గుడ్ల రామ్మోహన్‌రెడ్డి, శోభారాణి, అంజిరెడ్డి, కాక కృష్ణ, లక్ష్మయ్య, ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌ను విమర్శించే స్థాయి పొంగులేటికి లేదు

చర్ల ప్రభాతవార్త:



సోమవారం చర్ల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సోయం రాజారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సోయం రాజారావు మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని, పోడు భూముల పేరుతో కొంతమంది జిల్లాలో రాజకీయం చేస్తున్నారని, గిరిజన ప్రాంతాలలో మెరుగైన వైద్యం, విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని, దళిత బంధు గృహలక్ష్మి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. గిరిజనులు ఇప్పటికే సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలి ఇస్తామని సర్వే పూర్తి అయింది. జూన్ 24 నుంచి 30 వరకు రాష్ట్రంలో గిరిజనులకు సీఎం కేసీఆర్ చేతుల మీదుగా పోడు భూముల పట్టాల పంపిణీ రైతుబంధు కూడా వర్తింపు అయ్యిందన్నారు. సీఎం కేసీఆర్‌ని విమర్శించే స్థాయి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి లేదని, రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక నీతి మాలిన మాటలు మాట్లాడుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నక్కినబోయిన శ్రీనివాస్ యాదవ్, చర్ల సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, అధికార ప్రతినిధి ఇరస వడ్ల రాము, ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాసరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు దొడ్డి సూరిబాబు, రైతు బంధు సమితి క్లస్టర్ తోటపల్లి మాధవరావు, యూత్ అధ్యక్షుడు కాకి అనిల్, కేశవపురం సర్పంచ్ కోరం నాగేంద్ర, మీడియా ఇన్చార్జి పంజా రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉమా సంగమేశ్వర ఆలయంలో అలజడి చేశామనడం అవాస్తవం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో ఉన్న శ్రీఉమాసంగమేశ్వర ఆలయంలో అలజడి చేశామని ఆలయ పురోహితుడు రాఘవశర్మ, భక్తురాలు ఎం.సరోజిని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు అవాస్తవమని డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి గ్రామానికి చెందిన దర్శి వెంకట సాంబశివరావు, అతని కుమారులు ఇద్దరూ దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఆలయ సమీపంలో తమ నివాస గృహం ఉందని, ప్రతి రోజు హోమాలు చేయడం వలన పొగ మరియు ఘాటు వాసనలకు అనారోగ్యానికి గురవుతున్నామని దీనిపై దేవాలయంలో ఉన్న పురోహితుడు రాఘవశర్మను అడిగామని ఆలయంలోని ఎటువంటి అలజడి సృష్టించలేదని, గుడిలో పూజా సామాగ్రిని పారవేసినట్లు వారు చేసిన ఫిర్యాదులో వాస్తవం లేదని, సంఘటనలు తెలుసుకున్న పోలీసులు ఇరువర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చి నచ్చచెప్పి పంపారని అయినా పురోహితుడు రాఘవశర్మ, భక్తురాలు సరోజిని అవాస్తవాలను దుమ్ముగూడెం స్టేషన్‌లో ఫిర్యాదు చేయడాన్ని వారు తప్పుపట్టారు. దీనిపై దుమ్ముగూడెం స్టేషన్‌లో వారు ఇరువురిపై ఫిర్యాదు చేశారు.

-పూజారి రాఘవశర్మపై చర్యలు తీసుకోవాలి

మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో ఉమాసంగమేశ్వర ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న పూజారి రాఘవశర్మపై చర్యలు తీసుకోవాలని డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి గ్రామానికి చెందిన దర్శి వెంకటసాంబశివరావు, అతని కుమారులు ఇద్దరూ సోమవారం ఒక పత్రిక ప్రకటనలో అధికారులను డిమాండ్ చేశారు. ఆలయం వద్ద తాము ఎటువంటి ఎటువంటి గొడవలు, అల్లర్లు చేయలేదని, మాపై నిరాధార ఆరోపణలు చేసిన పూజారి రాఘవశర్మ, భక్తురాలు సరోజిని ఆరోపణలను వారు ఖండించారు. హోమాల పేరుతో అమాయక ప్రజల నుండి డబ్బులు తీసుకుంటున్న రాఘవశర్మపై అనేక ఆరోపణలు ఉన్నాయని, అతనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మా ప్రతిష్టకు భంగం కలిగించి మనోభావాలు దెబ్బతీసిన రాఘవశర్మ సరోజినిపై పరువునష్టం దావా వేయనున్నట్లు వారు ప్రకటనలో తెలిపారు.

# వేసవితాపానికి ఉచిత మజ్జిగ పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వేసవితాపంతో అల్లాడుతున్న ప్రజలకు లక్ష్మీనగరం గ్రామానికి చెందిన నటరాజ్ సూపర్‌మార్కెట్ ప్రొప్రైటర్ వాకచర్ల గౌరీశంకర్ వారి కుటుంబసభ్యులు సోమవారం ఉచిత మజ్జిగ కార్యక్రమాన్ని చేపట్టారు. లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న నటరాజ్ సూపర్ మార్కెట్ ప్రాంగణంలో ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని వారు చేపట్టారు. వేసవివేడిమిని తట్టుకోలేక అల్లాడుతున్న ప్రజలు, వాహనదారులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం ఎంతో సంతోషాన్ని, ఆనందాన్ని ఇచ్చిందని ఈ ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని వారు ప్రభాతవార్తకు తెలిపారు. నటరాజ్ సూపర్‌మార్కెట్ యాజమాన్యం చేస్తున్న ఈ సంఘ సేవా కార్యక్రమం పట్ల ప్రజలు వారిని అభినందిస్తున్నారు.

# కమ్యూనిష్టు పార్టీలు అవకాశపార్టీలుగా మారాయి

### - బండిసంజయ్‌పై కూనంనేని' విమర్శలు హాస్యాస్పదం-బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ చౌదరి

మధిర,మే29ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉనికిని కోల్పోయిన కమ్యూనిష్టు పార్టీలు సిద్దాంతాలు విస్మరించి అవకాశవాద రాజకీయాలకు వేదికలుగా మారాయని భారతీయజనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లాసత్యనారాయణచౌదరి విమర్శించారు. సోమవారం మధిరలో ఆపార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఏలూరినాగేశ్వరరావు సుబాబుల్‌తోటను గుర్తుతెలియని దుండగులు ఆదివారం దగ్ధం చేసిన సంఘటనపై ఆప్రాంతాన్ని పరిశీలించిన ఆయన అనంతరం మధిరలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్‌పై సిపిఐ రాష్ట్రకార్యదర్శి కూనంనేనిసాంబశివరావు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బండిసంజయ్ అంటే మండే ఒక అగ్నికణం అని దానిని పట్టుకోవాలనుకుంటే మాడిమసైపోతారని అన్నారు. ప్రజల పక్షాన పోరాటాలు చేసిన



కమ్యూనిష్టులు నేడు అధికారపార్టీ దురాగతాలను, అవినీతిని అక్రమాలను వ్యతిరేకించకుండా ఆపార్టీ సంకన చేరి సీట్లకోసం కక్కుర్తి పడుతూ దిగజారిపోయిన విషయాన్ని సాంబశివరావు గుర్తుపెట్టుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కావాలనికాని, రైతుల రుణమాఫిపై కాని, నిరుద్యోగుల సమస్యలపై కాని,పంటనష్ట పరిహారాలపై కాని, టిఎస్‌పిఎస్‌సి పరిక్షాపత్రాల లీకేజీపైకాని ఒక్క కమ్యూనిష్టుపార్టీ కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడం దిగజారుడుకు నిదర్శనం కాదా అని, దీనిపై కూనంనేని సమాధానం చెప్పాలని గల్లా ప్రశ్నించారు. దేశంలో భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు మరోమారు మోడిని ప్రధానిగా చేయనున్నాయని, అలాగే రాష్ట్రంలో కూడా భాజపా ప్రజల మద్దతుతో అధికారాన్ని చేపట్టడం ఖాయమ న్నారు. ఈసమావేశంలో జిల్లా నాయకులు నున్నరవికుమార్, ఏలూరినాగేశ్వరరావు, చిలువేరు సాంబశివరావు,మండల బాద్యులు పాపట్లరమేష్, గుండాచంద్రశేఖర్‌రెడ్డి, మర్సకట్ల స్వర్ణాకర్‌లు ఉన్నారు.

## హమాలీలకు సంక్షేమబోర్డ్ ఏర్పాటుచేయాలి

మధిరటౌన్,మే29ప్రభాతవార్త

రాష్ట్రంలోని హమాలీల సంక్షేమానికి ప్రభుత్వం తక్షణమే సంక్షేమబోర్డ్‌ను ఏర్పాటుచేయాలని సిఐటియు రాష్ట్రకార్యదర్శి(హమాలీల) పాలడుగుసుధాకర్ డిమాండ్‌చేసారు. సోమవారం మధిరలో హమాలీకార్మికులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 5లక్షలకు పైగా హమాలీలు వివిధ రంగాల్లో పనిచేస్తున్నాయని అన్నారు. 50ఏళ్ళకు పైబడిన కార్మికులను పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని, గుర్తింపుకార్డులను అందచేయాలని, ప్రభుత్వ గోడౌన్‌లలో పనిచేస్తున్న వారిని రెగ్యూలరైజ్‌చేయాలని డిమాండ్‌చేసారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు శీలంనర్సింహారావు,మండల కన్వీనర్





పడకంటిమురళి,హమాలీల మేస్త్రి జయ. నామాల శ్రీను,రెడపంగి ప్రసాద్,రాము,దుర్గయ్య,కృష్ణ,నాగమల్లేశ్వరరావు,నాగరాజు,మాధవరావు,పోతురాజు తదితరులున్నారు.

## 31న కామేపల్లిలో అయ్యప్ప స్వామి ఆలయానికి శిలాస్థాపనం

కామేపల్లి, మే 22 ప్రభాతవార్త:

కామేపల్లిలో అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించునున్న అయ్యప్ప ఆలయం కు ఈ నెల 31న శిలాస్థాపనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప భక్త మండలి గ్రామ కమిటీ అధ్యక్షులు కన్నమాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు భాగం రామారావు, ప్రధాన కార్యదర్శి తంగిళ్ళపల్లి తిరుపతయ్య, సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వర్లు, కామ వెంకటేశ్వర్లు, తాతా నరేష్, అజ్మీర మహేందర్, కోశాధికారి కన్నమాల రాంబాబు తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతం కోరుతూ సోమవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియను ఆహ్వానించారు.31న ఉదయం 8:12 నిమిషాలకు దేవాలయం శిలాస్థాపన కార్యక్రమం జరుగుతుంద న్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి బానోత్ సునీత,సొసైటీ చైర్మెన్లు తీర్థాల చిదం బరరావు,ధనియాకుల హనుమంతరావు,వైఎస్ ఎంపిపి అజ్మీర విజయలక్ష్మీ,రైతుబంధు మండల కో ఆర్డినేటర్ అంతోటి అచ్చయ్య,కొత్తలింగాల ఆలయ కమిటి చైర్మెన్ మల్లెంపాటి శ్రీనివాసరావు,ఎంపిటిసి గుగులోత్ గబ్రు నాయక్,అజ్మీర రాజునాయక్, భక్త మండలి సభ్యులు అజ్మీర భాస్కర్, అజ్మీరా మోతిలాల్, అజ్మీర కుమార్, జాటోత్ హీరోలాల్,



దుంపటి ఉపేందర్, గుగ్గిళ్ళ నిఖిల్,అమరబోయిన తిరుపతయ్య, కాశిబోయిన నవీన్, అజ్మీర బాందు, అజ్మీరా రమేష్, గొట్టం మురళీ,పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

మరిపెడ, మే29, ప్రభాతవార్త

వేసవికాలంలో ఎండలు విపరీతంగా కొడుతున్నందున గ్రామాలలో నీటిఎద్దడి నివారణకు ఆయా గ్రామాల కార్యదర్శులు నివారణ చర్యలు చేపట్టాలని ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అన్నారు. సోమవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్‌తో కలసి వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెలలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటన ఉన్నందున అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల నుండి



ఎలాంటి పిర్యాదులు లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామాలలో నీటి ఎద్దడి సమస్య లేకుండా చూసుకునే బాధ్యత కార్యదర్శులపై ఉందన్నారు. వేసవిలో విద్యుత్‌కొరత లేకుండా చూడాలన్నారు. చిన్నచిన్న సమస్యలుంటే తక్షణమే యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలన్నారు. లేనిచో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఆయా గ్రామల సర్పంచ్‌లపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో దన్‌సింగ్, ఎంపివో పూర్ణచందర్‌రెడ్డి, ఎపివో మంగమ్మ, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





## కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించిన వైస్‌ఛైర్‌పర్సన్



మధిరటౌన్,మే29ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి అమలుచేస్తున్న రెండోవిడత కంటివెలుగు శిబిరాన్ని సోమవారం మడుపల్లిగ్రామంలోని 5వవార్డులో ఏర్పాటుచేసారు. ఈశిభిరాన్ని మున్సిపల్‌వైస్‌ఛైర్‌పర్సన్ శీలంవిద్యాలతవెంకటరెడ్డి, దెందుకూరు పిహెచ్‌సి వైద్యాధికారి పృధ్వి ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యాలత మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న కంటివెలుగు కార్యక్రమం ప్రజలకు ఆరోగ్యవరం అని అన్నారు. ఈశిబిరాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో 6వవార్డు కౌన్సిలర్ తొగరులక్ష్మి,పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పరిశీలన : మున్సిపాలిటీ పరిధిలోని 5వవార్డులో ఉన్న ప్రభుత్వ భూమిని సోమవారం వైస్‌ఛైర్‌పర్సన్ విద్యాలతవెంకటరెడ్డి స్థానిక బిఆర్‌ఎస్ నాయకులు పరిశీలించారు. గుర్తించిన ప్రభుత్వ భూమిని పేదవర్గాల ప్రజలకు పంపిణీచేసేందుకు గాను ఈపరిశీలన చేసినట్లు ఆమె తెలిపారు.

## లంకా'కు యువి అకాడమి సత్కారం



మధిరటౌన్,మే29ప్రభాతవార్త

సామాజిక సేవకార్యక్రమాలను నిర్వహిస్తూ హెచ్ఐవి ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న మధిరకు చెందిన సామాజిక కార్యకర్త లంకాకొండయ్యను ఎన్టీఆర్ శతజయంతి వేడుకల సందర్భంగా విజయవాడలో జరిగిన స్వరరాగార్చన కార్యక్రమంలో డా.యువిరత్నం ఫౌండేషన్ ఘనంగా సత్కరించింది. ఉమ్మడి తెలుగురాష్ట్రాలకు చెందిన కళాకారులు ప్రముఖులు పాల్గొన్న ఈకార్యక్రమంలో ఈసత్కారాన్ని చేయడం పట్ల మధిరకు చెందిన రంగస్థల కళాకారులు కొండయ్యను అభినందించారు.

## వంగవీడులో సిసిరోడ్‌కు శంకుస్థాపన

మధిరటౌన్,మే29ప్రభాతవార్త



మండల వరిధిలోని వంగవీడు గ్రామంలో జిల్లా పరిషత్ నిధుల నుండి మంజూరుచేసిన రూ.10లక్షలతో చేపట్టనున్న సిసిరోడ్డు నిర్మాణపనులకు సోమవారం జడ్పీచైర్మన్ లింగాలకమల్‌రాజ్ భూమిపూజచేసారు.ఆతరువాత గ్రామంలో రూ.5లక్షల అంచనాతో చేపట్టనున్న ఎస్సీస్మశానవాటికకు, ప్రహారిగోడ,స్నానపుగదుల నిర్మాణాలకు గాను భూమిపూజ చేసారు.




# 'బీమా' దంపతులను అభినందించిన మంత్రి పువ్వాడ

కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 29 - ప్రభాతవార్త:

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సి పాలిటీ 36వ వార్డు కౌన్సిలర్ బీమా శ్రీవల్లి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బీమా శ్రీధర్ దంపతుల నూతన గృహ ప్రవేశం ఇటీవల అంగరంగ వైభవంగా జరిగింది. ఈ గృహ ప్రవేశ వేడుకలో పాల్గొనాలని మంత్రిని కోరగా సమయం లేకపోవడంతో ఆయన రాలేకపోయారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్షా సమావేశంతో పాటు జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు జిల్లాకు వచ్చిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను బీమా శ్రీధర్ దంపతులు మర్యాద పూర్వకంగా తమ నూతన గృహానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుతో కలిసి వారి నూతన గృహాన్ని దర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు. బీమా శ్రీధర్ దంపతులు ఇచ్చిన ప్రత్యేక ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా బీమా శ్రీధర్ శ్రీవల్లి దంపతులు మంత్రి పువ్వాడ అజయ్, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావులను శాలువ కప్పి సన్మానించి ప్రత్యేక ప్రసాదాన్ని అందించారు. అనంతరం మంత్రి బీమా శ్రీధర్ కుటుంబ సభ్యులతో పాటు బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కొద్దిసేపు ముచ్చటించారు.



# హెల్త్ హబ్‌గా భూపాలపల్లి

**ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలి**
**రూ.1.25 కోట్లతో డయాగ్నస్టిక్ సెంటర్ ఏర్పాటు**
**భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి**

భూపాలపల్లి, మ029, ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న మెరుగైన వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 100 పడకల ఆసుపత్రిలో రూ. 54 లక్షలతో నవజాత శిశువుల సెంటర్, రూ.1.25 కోట్లతో తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం దవాఖానలోని వార్డులను పరిశీలించి, గర్భిణీలతో అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. దవాఖానకు డెలివరి కోసం వచ్చిన వారికి వీలైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, రోగులకు మెరుగైన ఆహార పదార్థాలను అందజేయాలని సూచించారు. అనంతరం డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీరాంతో పాటు ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. 100 పడకల ఆసుపత్రికి పూర్తి స్థాయిలో వైద్యులు రావటం జరిగిందని, పూర్తి స్థాయిలో సేవలు అందించుటకు సిద్ధంగా ఉన్నారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసుపత్రికి అవసరం అయిన వైద్య పరికరాలను సైతం త్వరలో అందజేయటం జరుగుతుందని, సీఎం కేసిఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు సహకారంతో భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో 100 పడకల ఆసుపత్రి సూపరెండెంట్ జీడి తిరుపతి, చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభరఘుపతిరావు, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.





## పేదల గుడిసెలకు అండగా గద్దల రమేష్

పాల్వంచ, మే 29 - ప్రభాతవార్త:



పాల్వంచ మున్సి పాలిటీ పరిధిలోని వెంగళరావు కాలనీలో 727 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలో కొంత కాలంగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న రేవంత్‌నగర్ ప్రజలకు వానపాకుల రాంబాబు ఆధ్వర్యంలో పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ గుడిసె వాసులకు మద్దతు తెలిపారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతీ ఒక్కరికీ గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా అద్దె గృహాల్లో నివసిస్తున్న వారికి ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న వారికి తక్షణమే ప్రభుత్వం 58 జీవో ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని, పేదలు వేసుకున్న గుడిసెలను ఎవరైనా తొలగించే ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రేవంత్ యువసేన రమణ, భద్రమ్మ, ప్రియమణి, లక్ష్మణ్, కాంగ్రెస్ మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వినతులు స్వీకరణ

భూపాలపల్లి, మే29, ప్రభాతవార్త

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ఇల్లందు క్లబ్ హౌజ్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 36 దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సైతం పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుటకు చర్యలు చేపట్టాలని సంబందిత అధికారులను ఆదేశించారు. అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

భూపాలపల్లిరూరల్, మే29, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు ఇంటిని ఎలా పరిశుభ్రంగా ఉంచుకుంటారో తమ నివసించే పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 14వ వార్డులో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో భాగంగా సోమవారం ఉదయం వార్డులో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, వైస్ చైర్మన్ కొత్తహరిబాబు, కమీషనర్ అనిల్‌కుమార్, కౌన్సిలర్ దార పూలమ్మపోచయ్య, కో ఆప్షన్ మెంబర్ దొంగల అయిలయ్యయాదవ్ పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తగిలి ఎద్దు మృతి

భూపాలపల్లిరూరల్, మే29, ప్రభాతవార్త



భూపాలపల్లి మండలంలోని నాగారం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో విద్యుత్ తీగలు తగిలిన సంఘటనలో రామినేని సుధాకర్ అనే రైతు ఎద్దు సోమవారం మృతి చెందింది. పంటపొలాల వద్ద గాలి దుమారంకు విద్యుత్ వైర్లు తగిలి ఎద్దు మృతి చెందగా రూ. 50 వేల నష్టం కలిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## మాజీ ఎంపిటీసీ ప్రమీలను పరామర్శించిన ఎమ్మెల్యే

చిట్యాల, మే 29, ప్రభాతవార్త

ఒడితల మాజీ ఎంపిటీసీ రాసూరి ప్రమీల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చారు. ఈమేరకు సోమవారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ప్రమీలను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం మెరుగుపడే వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ గొర్రె సాగర్, ప్రమీల భర్త మొగిలి ఉన్నారు.



## ప్రయివేట్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షునిగా కిషన్ రావు

చిట్యాల, మే 29, ప్రభాతవార్త



ఆర్ఎంపి, పిఎంపి ప్రయివేటు డాక్టర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్య క్షుడిగా తిరుమలాపురం గ్రామానికి చెందిన బొంపల్లి కిషన్ రావును నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ తెలిపారు. అలాగే జిల్లా సంయుక్త కార్యదర్శిగా కాసర్ల దేవేందర్, కార్యవర్గ సభ్యుడిగా కోడూరి సుధాకర్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు తెలిపారు. తమ నియామకానికి కృషి చేసిన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు, కార్యవర్గ సభ్యులకు కిషన్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంకా ఎన్నాళ్లు ఈమోసం...

**- సమస్యలు ఏం పరిష్కరించారని**

**- అభివృద్ధి కోసమే పార్టీ పిరాయింపు అన్నారుగా**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్**



కొత్తగూడెం టౌన్, మే 29 - (ప్రభాతవార్త): తెలంగాణ అవతరణ దినోత్సవం పేరిట బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు చేస్తూ ఏదో పెద్ద ఘనత సాధించినట్లు కలరింగ్ ఇస్తుందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఆర్ఎస్ పార్టీని జాతీయ పార్టీగా చేసుకొని బీఆర్ఎస్‌గా మార్చారని, కోట్ల రూపాయల ప్రజాధనాన్ని విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనరుగులు పెట్టించేందుకు తాను కాంగ్రెస్ వీడి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నట్లు స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రగల్భాలు పలికారని అన్నారు. పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఖచ్చితంగా ఇచ్చి తీరుతామని, ప్రతీ ఒక్క పేద వారిని అక్కున చేర్చుకుంటామని చెప్పిన మాటలు, ఇచ్చిన హమాతలు కేవం నీటి మీద రాతలయ్యాయని ఆరోపించారు. పాల్వంచలో 99, 444, 817 తదితర సర్వే నెంబర్లలో ప్రత్యేక జీవో తీసుకొని వచ్చి రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని కల్పిస్తామని, ప్రజలను నమ్మబలికారని అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి శనిగరపు నిరంజన్‌కుమార్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, అల్లకొండ శరత్,సిద్ధంకి మల్లేష్, సందేశ్, సందీప్‌లు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మనోహర్‌బాబు మృతి

**- సంతాపం తెలిపిన ప్రముఖులు**

**- రేపు అంత్యక్రియలు**



లక్ష్మీదేవిపల్లి, మే 29 - (ప్రభాతవార్త): దివంగతమాజీ ప్రధాని పీవీ నరసింహారావు బంధువు, కొత్తగూడెం వైస్ ఎంపీపీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రముఖ వ్యాపారి సోమ రాజు మనోహర్‌బాబు (60) ఆదివారం చనిపోయారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆయన కొంత కాలంగా చికిత్స పొందుతు న్నారు. దివంగత మాజీ ప్రధాని నరసింహారావు కుమార్తెను మనోహర్ పెద్దన్న రామకృష్ణరావుకు ఇచ్చారు. లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామానికి చెందిన మనోహర్ బాబు ఇండియన్ గ్యాస్ ఏజెన్సీని నిర్వహిస్తున్నారు. విదేశాల్లో ఉన్న అన్న, అక్క, చెల్లెలు, బంధువులు రావాల్సి ఉండటంతో ఈ నెల 31వ తేదీన అంత్యక్రియలు నిర్వహించనున్నారు. మనోహర్‌బాబు మృతి వార్త తెలుసుకున్న రాజకీయ ప్రముఖులు, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు, పలు పార్టీల జిల్లా నాయకులు, పుర ప్రముఖులు, వ్యాపారవేత్తలు, గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు సంతాపం ప్రకటించారు.

## పాల్వంచలో ఘోర రోడ్డుప్రమాదం

**- యువకుడు మృతి**

పాల్వంచ, మే 29 - (ప్రభాతవార్త):



జిల్లాలోని పాల్వంచ పట్టణంలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆశ్రమ పాఠశాల ఎదురుగా ద్విచక్రవాహనం లారీని ఢీ కొట్టడంతో ద్విచక్రవాహనంపై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహం చెల్లాచెదురుగా పడి ఉండటంతో స్థానికులు పట్టణ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించగా సంఘటనా స్థలానికి పోలీస్ బృందం చేరుకొని అక్కడ పరిస్థితి గమనించిన పాల్వంచ పట్టణ ఎస్సై నరేష్ చెల్లాచెదురుగా పడి ఉన్న మృతదేహాన్ని ఒక దగ్గరికి చేర్చి వాహనం ద్వారా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పాల్వంచలోని శ్రీనగర్ మూడవ లైన్‌కు చెందిన బీటీపీఎస్ ఉద్యోగి అనుమండ్ల శ్రీనివాసరెడ్డి కుమారుడు అనుమండ్ల జీవన్ రెడ్డి(21)గా గుర్తించారు. మృతుడు హైదరాబాద్‌లో ఇంజనీరింగ్ కాలేజీలో ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ఇది గుర్తించిన ఎస్సై కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఎస్సై నరేష్‌ను స్థానికులు ప్రశంసించారు.

# 11వ వేజ్‌బోర్డు ఎంతో లాభసాటిగా ఉంది




కొత్తగూడెం టౌన్, మే 29 - (ప్రభాతవార్త): గతంలో చేసుకున్న వేజ్ అగ్రిమెంట్లు కంటే 11వ వేజ్‌బోర్డు ఎంతో లాభసాటిగా ఉందని కార్మికులకు మేలు చేస్తుందని నేడు పీవీకే 5 షాఫ్ట్‌లో, హెడ్డాఫీస్‌లలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లలో వేజ్‌బోర్డు పర్మినెంట్ సభ్యులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డినడ సీతారామయ్య అన్నారు. గతంలో ఉన్న అలవెన్సులపై 25 శాతం పెరగడం వల్ల అరియర్స్‌లో గణనీయంగా పెరగడమే జరిగిందని ఆయన తెలిపారు. ఎల్‌టీసీ, ఎల్ఎల్‌టీసీ ప్రస్తుతం చెల్లిస్తున్న వాటిపై రూ.2 వేలు, రూ.3 వేలు, అనగా రూ.10 వేలు , రూ.15 వేలు నాలుగు సంవత్సరాల బ్లాక్ పీడియడ్‌లో ఒకదాని తర్వాత ఒకటి పొందే అవకాశం ఉందని ఆయన అన్నారు. 11వ వేజ్‌బోర్డు ఎప్పుడో జరగాల్సి ఉండగా అధికార అధికారుల సంఘం వేజ్‌బోర్డు కాలపరిమితి 5 సంవత్సరాలు, 19 శాతం పెరుగుదల ఎందుకు ఇచ్చారని తెరకాసు పెట్టడం వల్ల ఆలసనయం అనివార్యంగా జరిగిందని ఆయన తెలిపారు. పెరిగిన వేతనాలను జూన్ నెల జీతంతో జూలై నెలలో చెల్లించేందుకు సూత్రపాయంగా అంగీకరించడం జరిగిందని ఆయన అన్నారు. దీని తర్వాత అరియర్స్‌ను ఒకేసారి చెల్లించేందుకు ఏఐటీయూసీ యూనియన్ కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఇది కార్మికుల విజయమని అభివర్ణించారు. ఏఐటీయూసీకి అండగాఉండి కలిసి రావాలని తద్వారా కొత్త హక్కులను సాధించుకోవడం జరుగుతుందని, ఈ సమావేశంలో యూనియన్ సలహాదారులు దమ్మాలపాటి శేషయ్య, కార్పొరేట్ కార్యదర్శి వంగా వెంకట్, ఉపాధ్యక్షుడు క్రిస్టోఫర్, కే.రాములు, గట్టయ్య, రమణమూర్తి, హుమాయూన్, మల్లికార్జునరావు, కునోనసత్ రాంచందర్‌లు పాల్గొన్నారు.




## ఘనంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ఇల్లెందు రూరల్, మే 29 - (ప్రభాతవార్త):



ఇల్లెందు మండలంలోని రాగబోయిన గూడెం పంచాయతీలోని తంగిళ్లతండాలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు భూక్యా సంజీవ్‌నాయక్ సహకారంతో క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి మాలోత్ శివ నాయక్, వినోద్ నాయక్, రాందాస్, కిషన్, రాకేష్‌లో పాల్గొని ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. స్నేహపూర్వక వాతావరణంలో క్రీడాపోటీలు జరిగేలా చూడాలని అన్నారు.

## సీఎంకప్ అథ్లెటిక్స్‌లో అభినవ్ నాయక్‌కు సిల్వర్‌మెడల్

కొత్తగూడెం స్పోర్ట్స్, మే 29 - (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎంకప్ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు




చెందిన అభినవ్ ప్రతిభ కనపర్చాడు. లాంగ్‌జంప్‌లో 6.24 మీటర్లు జంప్ చేసి సిల్వర్ మెడల్ గెలుపొందారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కే.మహీధర్ తెలిపారు. ఈ సందర్భంగా అభినవ్‌తో పాటు కోచ్ పి.నాగేందర్‌ను స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ స్టెల్లా, పీడీ భట్టు ప్రేంకుమార్‌లు అభినందించారు.

## దేవరకొండ నాగాచారీ మృతికి సీపీఐ నాయకుల నివాళి



పాల్వంచ క్రైం, మే 29 - (ప్రభాతవార్త): సీపీఐ సీనియర్ నాయకుడు, పాల్వంచ మండల మాజీ కారర్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా సమితి సభ్యుడు దేవరకొండ నాగాచారీ సోమవారం నారాయణ పేట గ్రామంలోని వారి స్వగృ హంలో మరణించారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న సీపీఐ రాష్ట్ర సమితి సభసనఉయడు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, డి.సుధాకర్, ఏఐటీయూసీ పట్టణ కమిటీ అధ్యక్షుడు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, నరహరి నాగేశ్వరరావు, శనిగరపు శ్రీనివాస్, జ్యోతుల రమేష్,ఎండీ పాషాలు మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ



మణుగూరు, ప్రభాతవార్త, మే 29: రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సోమవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుతో కలిసి మణుగూరు మండలంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా రూ.5.10 కోట్ల వ్యయంగల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. తొలుత మండలంలోని గుట్టమల్లారం గ్రామంలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆర్టీవో కార్యాలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మణుగూరు అంబేద్కర్ సెంటర్ నుండి కోడిపుంజుల వాగు వరకు ఆర్అండ్‌బీ రోడ్డు ఇరువైపుల రూ.2.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న డ్రైన్ అభివృద్ధి పనులకు, అంబేద్కర్ సెంటర్ నుండి చిన్నరావిగూడెం మీదుగా నెల్లిపాక వరకు రూ.2 కోట్లతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, జేసీ కె.వెంకటేశ్వర్లు, డీటీవో టి.వేణు, ఎంపీపీ తోట తిరుపతి, జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, సర్పంచ్‌లు కారం ముత్తయ్య, సబిత, జంపేశ్వరీ, బచ్చల భారతి, ఎంపీటీసీ బాబురావు, కోటేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు జావీద్‌పాషా, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ముత్యం బాబు, అడపా అప్పారావు, నవీన్, రాంరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, యాదగిరిగౌడ్, వట్టం రాంబాబు, యూసఫ్, కీసర శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రగతి ప్రతిబింబించేలా దశాబ్ది సంబురాలు నిర్వహించాలి

**- పరస్పర సహకారంతో ఉత్సవాలను విజయవంతం చేయాలి**

**- అధికారులు, ప్రజా ప్రతినిధులకు మంత్రి పువ్వాడ పిలుపు**



కొత్తగూడెం, మే 29 - ప్రభాతవార్త: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతి ప్రతిబింబించేలా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను సీఎం కేసీఆర్ ఆదేశానుసారం అట్టహాసంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణాశాఖామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పల్లె పల్లెన తెలంగాణ ప్రగతిని ఆవిష్కరింపజేయాలని సూచించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు పరస్పర సహకారంతో పనిచేస్తూ దశాబ్దిది ఉత్సవాల విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలని వారిని కార్యోన్ముఖులను చేశారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టరన అనుదీప్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవ ఏర్పాట్లపై అధికారులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, అన్ని వర్గాల వారి కృషితో గడిచిన తొమ్మిదేళ్లలో తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను పున:శ్చరణ చేసుకుంటూ ప్రజలకు వీటి గురించి తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను చేపడుతోందన్నారు. పండుగ వాతావరణంలో ఉత్సాహభరితంగా ఈ ఉత్సవాలను నిర్వహించాలని ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలని మంత్రి సూచించారు. అందరి సహకారం, భాగస్వామ్యంతోనే వేడుకలు విజయవంతం చేయాలని అన్నారు. ముఖ్యంగా వ్యవసాయం, విద్యుత్, సాగునీటి రంగం, పారిశ్రామిక ప్రగతి, విద్యత్, వైద్యం, సంక్షేమం, ఐటీ రంగాల్లో సాధించిన ప్రగతిని ప్రజలకు విశదపర్చాలన్నారు. నియోజకవర్గాలకు జిల్లాస్థాయి అధికారులను నోడల్ ఆఫీసర్లుగా, మండల స్థాయిలో ఎంపీడీవోలు తహసీల్దార్లు, స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకొని దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు ప్రణాళికా బద్దంగా కృషి చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... దశాబినద ఉత్సవాల నిర్వహణకు జిల్లాయంత్రాంగం తరపున విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఇపపటికే జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి ఉత్సవాల విజయవంతానికి కృషి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియా నాయక్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఐటీడీఏ పీవో గౌతమ్ పోట్రు, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, లైబ్రరీ చైర్మన్ దిండిగలరాజేందర్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని కంటికి రెప్పలా కాపాడుకోవాలి

**-ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం**

**-వ్యకాస, గిరిజన సంఘం, తెలంగాణ రైతు సంఘం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : ఉపాధి హామీ పథకాన్ని ఉపాధి కూలీలు కంటికి రెప్పలా కాపాడుకోవాలని ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతుందని, దానిని తిప్పి కొట్టాలను వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చా వెంకటేశ్వర్లు తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారం పుల్లయ్యలు అన్నారు. దుమ్ముగూడెం మండలంలోని లచ్చిగూడెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సంయుక్తంగా సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి పనులు చేస్తున్న ప్రదేశంలో కూలీలకు మౌళిక వసతులు అయిన నీడ, త్రాగునీరు, మెడికల్ కిట్లు సక్రమంగా అందించడం లేదని వారు దుయ్యబట్టారు. కూలీలకు సమ్మర్ అలవెన్స్‌లు ఇవ్వాలని, ఉపాధి పనులు చేసిన వెంటనే కూలీ డబ్బులు చెల్లించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చాలి చాలని కూలీ డబ్బులతో ఉపాధి కూలీలు అనేక అవస్థలు పడుతున్నారని, ఉపాధి కూలీలకు కూలీ డబ్బులు పెంచాలని వారు డిమాండ్ చేశారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా రోజుకు కూలీ రూ.600లు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య, సోందె అర్జున్, పెనుబల్లి ప్రసాద్, శ్రీరాములు, ఇర్పా రామక్క, కుంజా సరోజిని, శీలం రమేష్, కృష్ణమూర్తి మల్లేష్, భద్రమ్మ, తిరుపతమ్మ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లో రోగులకు ఇబ్బంది కలిగించవద్దు

**-సొంత ఇంటిలో ఉన్న అనుభూతిని కల్పించాలి**

**-దుమ్ముగూడెంలో పర్యటించిన ఎన్‌హెచ్ఎస్ఆర్‌సీ బృందం**

దుమ్ముగూడెం, ప్రభాత వార్త :



కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్మించిన వెల్‌నెస్ హెల్త్ సెంటర్‌లలో వచ్చిన రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సొంత ఇంటిలో ఉన్న అనుభూతిని కలిగించేలా రోగులకు వైద్య సేవలు అందించాలని ఎన్‌హెచ్ఎస్ఆర్‌సీ సీపీ అడ్వైజర్ డా.బాలసుబ్రహ్మణ్యం ఎన్‌హెచ్ఆర్‌సీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ అనంతకుమార్ వైద్యసిబ్బందికి సూచించారు. దుమ్ముగూడెం మండలంలోని ఎన్‌హెచ్ఎస్ఆర్‌సీ కేంద్ర బృందం సోమవారం పర్యటించింది. ఈ సందర్భంగా పర్ణశాల పీహెచ్‌సీని సందర్శించి పీహెచ్‌సీలో రోగులకు అందుతున్న వైద్యసేవలు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రవేశపెట్టిన పలు కార్యక్రమాల అమలు తీరును ఆ బృందం పరిశీలించింది. పీహెచ్‌సీలలోని పలు రికార్డులు ఫార్మసీ, డెలివరీ రూం, థియేటర్ రూంలను వారు పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను వారు పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి వారు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను అమలు చేసి రోగులకు వైద్యసేవలను అందించాలని పర్ణశాల పీహెచ్‌సీ మెడికల్ అధికారి డా.రేణుకారెడ్డికి తగు సూచనలు, సలహాలను ఇచ్చారు. అనంతరం చిన్ననల్లబెల్లి గ్రామంలో ఉన్న హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ను ఆ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా వెల్‌నెస్ సెంటర్‌లో ఉన్న రికార్డులను, మందులను పరిశీలించారు. ఈ.సంజీవిని ద్వారా రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆశా ప్రొఫైల్ సీ.బ్యాక్ ఫాం గురించి వెల్‌నెస్ సెంటర్‌లో ఉన్న ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, ఆశావర్కర్‌లను అడిగి తెలుసుకున్నారు. హెల్త్‌వెల్‌నెస్ సెంటర్‌లకు వచ్చిన రోగులను మంచిగా రిసీవ్ చేసుకోవాలని పేషెంట్ యొక్క ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని తగు సూచనలు, సలహాలు, మందులను అందించాలని సిబ్బందికి తెలిపారు. అనంతరం ఈ కేంద్ర బృందం పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్‌వో డా.శిరీష, డీఐవో డా.బాలాజీ, ఎంసీహెచ్ అధికారి డా.చైతన్య, పర్ణశాల పీహెచ్‌సీ వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# వైభవోపేతంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలు నిర్వహించాలి

**-అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు**



ఖమ్మం ప్రభాతవార్త:

పండుగ వాతావరణంలో వైభవోపేతంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. జూన్ 2 నుంచి జూన్ 22 వరకు రాష్ట్ర దశాబ్ది వేడుకలలో మన ప్రగతి చాటేలా విధంగా ఘనంగా నిర్వహించాలని అన్నారు. రైతు దినోత్సవం, ఊరురా చెరువుల పండుగ నిర్వహణ పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. రైతు దినోత్సవం నాడు జిల్లాలో ఉన్న రైతు వేదికల్లో వేడుకలు జరగాలని, ప్రతి గ్రామం నుంచి రైతులను డప్పులుతో ఘంగా పండుగ వాతావరణంలో రైతు వేదికలను తీసుకొని రావాలని, అక్కడ ప్రభుత్వం ప్రతి రైతుకు కల్పించిన సౌకర్యాలు, అందించిన సహాయంపై తెలియజేయాలని, భోజన ఏర్పాట్లు ఉండాలని అన్నారు. జూన్ 8న ఊరురా చెరువుల పండుగ సందర్భంగా గ్రామాల్లో ఉన్న పెద్ద చెరువు వద్ద బతుకమ్మ, బోనాలతో సాంస్కృతిక కార్యక్రమాలు, కట్ట మైసమ్మ పూజ, భోజనాలు పకడ్బందీగా చేయాలని తెలిపారు. రైతు దినోత్సవం, ఊరురా చెరువుల పండుగ నిర్వహణకు జిల్లాలో అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లు కావద్దని సీఎస్ అన్నారు. విద్యుత్ రంగంలో గత పరిస్థితి, నేడు సాధించిన ప్రగతి తెలియజేస్తూ నాడు - నేడు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, పోలీస్ ఆధ్వర్యంలో సురక్షా దివస్, తెలంగాణ రన్ నిర్వహించాలని అన్నారు. పారిశ్రామిక ప్రగతి, సాగునీటి రంగంలో సాధించిన విజయాలు తెలియజేయాలని అన్నారు. జూన్ 9న సంక్షేమ సంబురాలు సందర్భంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రెండవ విడత గొర్రెల పంపిణీ, అవకాశం ఉన్న చోట ఇంటి పట్టాల పంపిణీ, బీసీ కులవృత్తుల ఆర్థిక సహాయం ప్రారంభించాలని అన్నారు. బీసీ కుల వృత్తుల ఆర్థిక సహాయంపై క్యాబినేట్ సబ్ కమిటీ నివేదిక ప్రకారం మార్గదర్శకాలు అందిస్తామని, దాని ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేసి జూన్ 9న ప్రారంభించాలని అన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన నూతన జిల్లాలు, మండలాలు, గ్రామాల వివరాలు తెలియజేయాలని, మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖ పరిదిలో సాధించిన ప్రగతి, కొత్త ఆసుపత్రుల ఏర్పాటు, అందిస్తున్న అదనపు సేవలను వివరించాలని, వైద్య ఆరోగ్య శాఖ దినోత్సవం నాడు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ ప్రారంభించాలని అన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి సాధించిన విజయాలు ఘంనగా చాటాలని సీఎస్ అన్నారు. మిషన్ భగీరథ కింద ఇంటింటికి త్రాగునీటి సరఫరా, గిరిజనోత్సవం, పెరిగిన పచ్చదనం, విద్యాశాఖలో సాధించిన ప్రగతి పక్కాగా తెలియజేయాలని, ఆధ్యాత్మిక రంగంలో సాధించిన ప్రగతి, అమరుల సంస్కరణ కార్యక్రమాలు పకడ్బందీగా జరగాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మట్లాడుతూ.. జిల్లాలోని 129 రైతు వేదికల్లో రైతు దినోత్సవం నిర్వహిస్తామని, లైటింగ్ చేపట్టి, షామియానాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. రోజువారి షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు విజయవంతంగా చేపడతామన్నారు. జిల్లాలో అన్ని శాఖల ద్వారా సాధించిన ప్రగతి వివరించేలా పకడ్బందీగా దశాబ్ది వేడుకలను నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్, అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఎన్.మధుసూదన్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు రాధిక గుప్తా, మయాంక్ సింగ్, జిల్లా అటవీ అధికారి సిద్దార్ధ్ విక్రమ్ సింగ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కాటికాపారులకు చేయూత

**మానవత్వం చాటుకున్న ప్రముఖ న్యాయవాది శర్మ**

ఖమ్మం మే29 ప్రభాతవార్త :




ఖమ్మం నగరంలో వైకుంఠ దామలలో శవాలకు అంత్యక్రియలు నిర్వహించే జాంబవంతుడు కాటికాపారి సొసైటికి చెందిన కాటికాపారుల ప్రధాన కార్యదర్శి చేరుకుపల్లి బాలుకు ప్రముఖ న్యాయవాది కేఎల్ఎన్ శర్మ బుద్దారం పిచ్చయ్యవెంకట నర్సమ్మల జ్ఞాపకార్థం రూ.10వేల రూపాయల చెక్కును కేఎల్ శర్మ శిరీష దంపతుల చేతుల మీదుగా వారి స్వగృహంలో అందజేసి మానవతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దుర్భర జీవితం అనుభవించే కాటికాపారులు అనాధలకు వృద్ధులకు, భిక్షాటన చేసే వారికి అన్నదానం పండ్లు పంపిణీ వంటి సామాజిక సేవ కార్యక్రమాలను చేయడం తనకు ఎంతోగానో సంతృప్తిని ఇస్తుందని అన్నారు. ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి ఇలాంటి వారికి అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంది వేణు, పడిశాల వీరస్వామి,కె. కాశయ్య, ఏపూరి తరుణ్, కె. సైదులు, గట్టికొండ చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను అందిపుచ్చుకుని గిరిజనులు ఆర్థికంగా ఎదగాలి

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

భద్రాచలం ప్రభాతవార్త:



ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకుని ఆదివాసీ గిరిజనులు ఆర్థికంగా ఎదగాలని ఐటిడిఏ పీవో గౌతమ్ పోట్రు అన్నారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ఆదివాసీ గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందించి వారు జీవనోపాధి పెంపొందించుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలలో సబ్సిడీ ద్వారా లభించే ట్రైకర్ రుణాల కొరకు, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు, రైతుబంధు రుణాల కొరకు, గిరిజన గ్రామాలకు రోడ్లు, కరెంట్ సౌకర్యం ఇప్పించుట కొరకు, కిరాణా, ఫ్యాన్సీ స్టోర్‌ల కొరకు, వ్యవసాయానికి సబంధించి కరెంటు, బోరు, మోటార్ల కొరకు, పై చదువవులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, మత్స్య సొసైటీలు ఏర్పాటు కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు తీర్చుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు ఆర్థిక సహాయం అందించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి శిక్షణలు ఇప్పించుట కొరకు, గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్‌లో సమర్పించిన దరఖాస్తులన్నీ ప్రత్యేకమైన రిజిస్టర్‌లో నమోదు చేసి, ఆన్లైన్ ద్వారా అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. ఏవో బీమ్, డిఎంజిసిసి విజయ్‌కుమార్‌చ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్ఓ సురేష్‌బాబు, ఏపీఓ పవర్ మునీర్ పాషా, డిఎస్ఓ ప్రభాకర్‌రావు, ఏసీఎంఓ రమణయ్య, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, వివిధ శాఖలకు చెందిన సిబ్బంది నాగభూషణం, ప్రమీల భాయ్, దుర్గయ్య, నరేందర్, నరేష్, రాందాస్, వెంకటేశ్వర్లు, బాలమల్లు, రాజా చార్యులు పాల్గొన్నారు.

## ఖమ్మం డిస్ట్రిక్ మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా నరేష్

ఖమ్మం వైద్యవిభాగం ప్రభాతవార్త:





ఖమ్మం డిస్ట్రిక్ మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన గుండెపోగు నరేష్ ఎన్నికయ్యారు. ఆదివారం ఐఎంఏ ఫంక్షన్ హాలులో జరిగిన మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ ఎలక్షన్‌లో నరేష్ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ..ఖమ్మంలో మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం ఇదే మొదటిసారి అని మొదటి సారి తనని అధ్యక్షునిగా ఎన్నుకున్న అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు అని అన్నారు. ల్యాబ్ టెక్నిషియన్ల సమస్యల పరిష్కారానికి అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు. వైస్ ప్రెసిడెంట్‌గా వినయ్ కుమార్, డిస్ట్రిక్ట్ సెక్రటరిగా క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లవ్‌కుమార్ ఎన్నికయ్యారు. వీరందరికి ల్యాబ్ టెక్నిషియన్లు అభినందనలు తెలిపారు.

## అధికారులు సమన్వయంతో దశాబ్ది వేడుకలు నిర్వహించాలి

**-సమీక్ష సమావేశంలో కలెక్టర్, పోలీస్ కమిషనర్**

ఖమ్మం ప్రభాతవార్త:



జూన్ 2 నుండి 22 వరకు జరిగే తెలంగాణ దశాబ్ది ఉత్సావలను వివిధ సమన్వయం చేసుకుని విజయవతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్‌తో కలిసి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో 29వ రాష్ట్రంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రం తన పదో అవతరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. కొత్త రాష్ట్రంగా ఏర్పడినప్పటికీ అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిచిందన్నారు. మిషన్ భగీరథ, దళితబంధు, రైతుబంధు, టీఎస్ ఐపాస్, ఆసరా పెన్షన్లు తదితర పథకాల అమలుతో ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా ఉన్నామన్నారు. తెలంగాణ ఏర్పాటుతో గత తొమ్మిది సంవత్సరాలలో సాధించిన ప్రగతిపై ప్రణాళికాబద్ధంగా అన్ని శాఖలు స్పీచ్ తయారు చేసుకొని ఆయా తేదీలలో వారి ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలలో మాట్లాడాలని తెలిపారు. ప్రతి శాఖ వారిగా కార్యాచరణ చేసుకుని ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్.మధుసూదన్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు రాధిక గుప్తా, మయాంక్ సింగ్, జిల్లా అటవి అధికారి సిద్ధార్ధ విప్రకమ్ సింగ్, అదనపు డిసిపి బోస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## దానధర్మ ట్రస్ట్ ఆర్థిక సహాయం

మణుగూరు, ప్రభాతవార్త, మే 29:



మణుగూరు మండలం కమలాపురం గ్రామంలో అనారోగ్యంతో మణివర్మ సోమవారం మృతిచెందడంతో దహనసంస్కారాలకు దానధర్మ ట్రస్ట్ ఛైర్మన్ గంటా రాధ రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించినట్లు తెలిపారు.

## పిల్లలు క్రీడల్లో రాణించాలి

-మణుగూరు ఏరియాఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్

మణుగూరు, ప్రభాతవార్త, మే 29:




పిల్లలు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం నందు పిల్లల వేసవి క్రీడా శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 4 నుండి 7 వరకు పిల్లలకు క్రీడల్లో శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఎక్కువ సంఖ్యలో పిల్లలు క్రీడా శిక్షణా శిబిరంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, ఏరియా అధికారులు రామేశ్వర్‌రావు, జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

## బీటీపీఎస్ కాంట్రాక్టు కార్మికుల సమ్మెకు బీజేపీ మద్దతు

మణుగూరు, ప్రభాతవార్త, మే 29:

తమ న్యాయమైన కోరికలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మణుగూరు మండలంలో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) కాంట్రాక్టు కార్మికుల నిరవధిక సమ్మెకు సోమవారం మండల బీజేపీ పార్టీ నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం బీజేపీ పార్టీ నాయకులు మాట్లాడుతూ బీటీపీఎస్ యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో కార్మికుల ఆందోళనకు మద్దతుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి రమేష్, బీర రమేష్, తార ప్రసాద్, మున్నా తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పువ్వాడ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన నవీన్‌బాబు

మణుగూరు, ప్రభాతవార్త, మే 29:



రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన యువ నాయకులు బుద్ధరాజు నవీన్‌బాబుతో సహా నవీన్ ఆర్మీ యూత్ 500 మందితో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ప్రభుత్వ విప్ రేగా బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. తొలుత నవీన్ ఆర్మీ యూత్ ఆధ్వర్యంలో పీవీ కాలనీ క్రాస్ రోడ్డు హనుమాన్ టెంపుల్ నుండి కూనవరంలోని తన నివాసం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగల రాజేందర్, జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, సర్పంచ్‌లు కారం ముత్తయ్య, సబిత, జంపేశ్వరి, బచ్చల భారతి, ఎంపీటీసీ బాబురావు, కోటేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు జావీద్‌పాషా, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ముత్యం బాబు, అడపా అప్పారావు, నవీన్, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, యాదగిరిగౌడ్, వట్టం రాంబాబు, యూసఫ్, కీసర శ్రీనివాసరెడ్డి, వి.ప్రభాకర్‌రావు, అబ్దుల్ రవూఫ్, కాపా శివాజీ, ఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాయకుడు పొంగులేటిని విమర్శిస్తే సహించం

-పొంగులేటి సైన్యం మండల నాయకుడు

కొమరం రాములు

పినపాక, ప్రభాతవార్త :

రాష్ట్ర నాయకులు, నిత్యం ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయడమే కాకుండా అవసరమైతే స్వయంగా కష్టాల్లో ఉన్న పేద ప్రజలకు అండగా నిలిచే పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బీఆర్ఎస్ నాయకులు విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని పొంగులేటి పినపాక మండల సైన్యం నాయకులు కొమరం రాములు హెచ్చరించారు. ఈ సందర్భంగా సోమవారం పొంగులేటి సైన్యం నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ .. కేసిఆర్ 2018 ఎన్నికల హామీల్లో భాగంగా గెలిచిన వెంటనే త్రిపి నియోజకవర్గంలో తానే స్వయంగా వచ్చి పోడు భూములకు పట్టాలిస్తానని చెప్పి, నాలుగున్నర సంవత్సరాలైనా అప్పటి నుండి ఈ రోజు వరకు ఇవ్వలేదని పైగా పోడు భూములు పోరాటం చేస్తున్న నాయకులను పోడు రైతులను అధికారులతో కేసులు పెట్టించి ఇబ్బందులు గురి చేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నియోజకవర్గ అభివృద్ధి కోసం, పోడు భూముల పట్టాల కోసం గతంలోనే అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందని, అది బీఆర్ఎస్ నాయకులు గుర్తించాలని తెలిపారు. తమ నాయకుడు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేసిన ఎన్నో సేవా కార్యక్రమాల్లో ఏ ఒక్కటైనా బీఆర్ఎస్ నాయకులు చేశారా అని ప్రశ్నించారు. నిత్యం ప్రజలలో తిరుగుతూ ప్రజా సమస్యల గురించి తెలుసుకుని తానున్నానని భరోసా ఇస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించే పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బీఆర్ఎస్ నాయకులు విమర్శిస్తే రాబోయే రోజులలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి న ఉంటుందని అని హెచ్చరించారు. మాజీ ఏఎంసీ ఛైర్మన్ కొమరం రాములు, పొంగులేటి సైన్యం సభ్యులు తోలం అర్జున్, బడే కృష్ణ, తోలం కృష్ణ, వార శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్ ర్యాంకర్ సాయి ఆశ్రిత్‌ను సన్మానించిన జిఎస్ఆర్

చిట్యాల, మే 29, ప్రభాతవార్త



మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన శాఖమూరి సాయి ఆశ్రిత్ యూపీఎస్సీ సివిల్స్‌లో 40వ ర్యాంకు సాధించారు. ఈమేరకు సోమవారం టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు ఆశ్రిత్‌ను కలిసి శాలువాతో సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా నాయకుడు, చింతకుంట రామయ్యపల్లి సర్పంచ్ ముకిరాల మధువంశీ కృష్ణ, మొగుళ్లపల్లి మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ పోలినేని లింగారావు తదితరులు ఉన్నారు.

## సివిల్స్ ర్యాంకర్‌కు సన్మానం

చిట్యాల, మే 29, ప్రభాతవార్త

మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన శాఖమూరి సాయి ఆశ్రిత్ యూపీఎస్సీ 2022సివిల్స్‌లో ఆల్ ఇండియా 40వ ర్యాంకు సాధించి మండల కీర్తి చాటాడు. ఈమేరకు సోమవారం విరసం రచయిత శాఖమూరి రవి, గేయ రచయిత దసరాకు నరేష్, గాయకుడు పుల్ల ప్రతాప్‌లు కలిసి సాయి ఆశ్రిత్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## పాలన విస్మరించిన పాలకులకు గుణపాఠం చెపుతాం




అశ్వాపురం,మే29,ప్రభాతవార్త.

పాలన విస్మరించిన పాలకులకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచి తగిన సమయంలో సరైన గుణపాఠం చెపుతామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య అన్నారు.జూన్ 4న లక్షమందితో కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో జరిగే ప్రజాగర్జన బహిరంగసభ గోడపత్రికలను సోమవారం అశ్వాపురంలో స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పాలనలో ప్రజలకు అభద్రతాభావం నెలకొందని, ప్రజలకోసం కాకుండా కార్పోరేట్లకోసం పనిచేస్తున్న నరేంద్రమోడీని గద్దె దించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలు నేరుగా సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పించాలని,11లక్షల ఎకరాలకు పోడు పట్టాలిస్తామని చెప్పిన కేసీఆర్ ఆ సంఖ్యను తగ్గించారని,వాస్తవ పరిస్థితిని గ్రహించాలన్నారు. ఆర్టీసీ,సింగరేణి ఇతర ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్న కార్మికుల,ఉద్యోగుల చట్టాలను అమలుచేయాలని, వీఓఏల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కమటం వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి అనంతనేని సురేష్,సహాయ కార్యదర్శులు కొండవర్తి ప్రసాద్,మేడవరపు సురేందర్‌రెడ్డి, కమటం సురేష్,రాయపూడి రాజేష్,ఈనపల్లి పవన్‌సాయి, చెలికాని శ్రీనివాస్, ఎడెల్లి కమలాకర్, అక్కనపల్లి నాగేంద్రబాబు, ఇరుగు శ్రీకాంత్, రెడ్డిబోయిన వెంకన్న,కనితం సత్యం, అనిల్‌కుమార్, మహిళా నాయకురాలు బండ్ల సీతమ్మ, తేజ,జయమ్మ తదితరులు

## కార్మికులందరిని రెగ్యులర్ చేయాలి



**టేకులపల్లి,ప్రభాతవార్త:**
గ్రామ పంచాయతీ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని జిల్లా జేఏసి కన్వీనర్ మాలోత్ అన్నారు. సోమవారం ఎంపీడీవో వీరబాబు, ఎంపీవో గాంధీకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులు చాలి చాలని వేతనంతో వెట్టి చారికి చేస్తున్నారని,కరోబార్‌లకు ప్రత్యేక హోదా కల్పించి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల చైర్మన్ మూడ్ బిచ్చునాయక్, కన్వీనర్ సరికొండ నాగేశ్వరావు, అన్నజి. వెంకటచారి, మహేష్, అచ్చయ్య, పవన్, లక్ష్మయ్య, సురేష్, లాలు, మోహన్, సుందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సర్కార్‌లో రైతే రాజు

### రైతులందరికి నాణ్యమైన విత్తనాలు,ఎరువులు

**కామేపల్లి, మే 29 ప్రభాతవార్త:**



తెలంగాణ సర్కార్‌లో రైతే రాజు అని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ,ఎంపిపి బానోత్ సునీత,ఏడిఏ అజ్మీర శ్రీనివాసరావు,ఏవో భూక్యా తారాదేవి,సొసైటీ చైర్మెన్లు తీర్థాల చిదంబరరావు,ధనియాకుల హనుమంతరావు,వైఎస్ ఎంపిపి అజ్మీర విజయలక్ష్మీ,రైతుబంధు మండల కో ఆర్డినేటర్ అంతోటి అచ్చయ్య,కొత్తలింగాల ఆలయ కమిటి చైర్మెన్ మల్లెంపాటి శ్రీనివాసరావు,ఎంపిటిసి గుగులోత్ గబ్రు నాయక్ అన్నారు.కామేపల్లి రైతు వేదికలో కామేపల్లి సహకార ప్రాథమిక పరపతి సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.సిఎం కెసిఆర్ వ్యవసాయ రంగానికి పెద్ద పీఠ వేస్తున్నారని అన్నారు.రైతులందరికి నాణ్యమైన విత్తనాలు,ఎరువులను ప్రభుత్వం సబ్సీడీపై అందజేసి ఆదుకుంటుందన్నారు.రైతుబంధు,రైతు భీమా పథకాలు యావత్ దేశానికి ఆదర్శం అన్నారు.సహకార సొసైటీల ద్వారా అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతు అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగాకృషి చేస్తున్నట్లు తెలిపారు.అభివృద్ధి



ప్రభుత్వానికి అన్నదాతలు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఇవో గాదె నాగయ్య,ఎఇవోలు బి.మహేష్, బి.జగదీష్,కె.ప్రతిభ, జి.ఉషా,షేక్ మున్నీ,ఆనందరావు,రైతు సమన్వయ సమితి సభ్యులు కొనకంచి శంకర్‌రావు,తాటిపల్లి నరసింహారావు,రైతులు అజ్మీర రాజునాయక్,బానోత్ రాందాసునాయక్,మూడ్ కృష్ణప్రసాద్,సూదనపు కోటయ్య,ఆర్‌కెపురం సర్పంచ్ జర్పల రామారావు,జర్పల రమేష్,జర్పల కృష్ణ,జర్పల నరేష్,గండమాల చందర్‌రావు,కన్నమాల రాంబాబు,భాగం రామారావు,తంగిళ్ల తిరుపతయ్య,సొసైటి సిబ్బంది కృష్ణ,లక్ష్మయ్య,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు జాతీయ సంఘాలు నమ్మక ద్రోహం చేశాయి



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**
బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు అమలు చేస్తేన్న వేతనాల ఒప్పందాలు అమలు చేయిస్తామని చెప్పిన జాతీయ కార్మిక సంఘాలు మరోసారి 11వ వేతన ఒప్పందంలో నమ్మక ద్రోహం చేశాయని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ సీనియర్ సెంట్రల్ కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. సీఎస్‌పి వద్ద 11వ వేతన ఒప్పందంపై జరిగిన జనరల్ బాడీ సమావేశం మహేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మే 19,20 తేదీలలో జరిగిన బొగ్గు పరిశ్రమలో జరిగిన 11వ వేతన ఒప్పందంలో సింగరేణిలో పనిచేస్తున్న 35 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు ఒప్పందం ప్రకారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకటో కేటగిర కార్మికులకు రూ.1502.67 చెల్లించాల్సి ఉందని కేవలం రూ.494 మాత్రమే చెల్లిస్తున్నారని వివరించారు. సమాన పనికి సమాన వేతన చట్టం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కూడా కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సాయి, రాములు, ఇంతియాజ్, శ్రీనివాస్, మహేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి భూమి పూజ



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
మండలంలోని కోయగూడెం పంచాయతీలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణాకి ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియనాయక్ భూమి పూజ నిర్వహించారు. సోమవారం కోయగూడెం గ్రామ అయ్యప్ప భక్త మండలి ఆద్వర్యంలో కేరళ తండ్రి బ్రహ్మశ్రీ మాధవన్ నంబూద్రి ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే హరిప్రియను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి బోడ బాలునాయక్, నాయకులు చీమల సత్యనారాయణ, బానోత్ రామనాయక్, దళపతి శ్రీనివాసరాజు, బర్మావత్ శివకృష్ణ,ధరావత్ బాలాజీ, కిన్నెర శ్రీను, చీమ రామకృష్ణ, జర్పుల లచ్చు,బానోత్ రవి, రవీందర్, జాటోత్ నరేష్, గుగులోత్ కృష్ణ, ఉండేటి బసవయ్య, గంగారపు రమేష్,కొండబత్తుల శ్యామ్, కుమ్మరి చౌదరి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చేదోడుగా నిలిచి ఉంటాం..



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
మండలంలోని కొత్తతండా పంచాయతీలోని మాలపల్లి గ్రామానికి చెందిన నిరుపేదరాలకి పెగళ్లపాడు యూత్ ఆధ్వర్యంలో బీయాని భోజరాజుకు ఐదు వేల రూపాయల విలువగల ఇంటి సామానులు, బియ్యం, వంట సామాగ్రిని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా యుత్ కమిటీ సభ్యులు పేదలకు చేదోడుగా నిలిచి వారిని అదుకుంటామని కోరం శ్రీకాంత్, జారా మల్లేష్, కొత్తచిట్టి రాజు, కొంబత్తుల శ్యామ్, లక్కినేని రంగా, నర్సింగ్ సుదీప్, దీలిప్, ముచ్చ జయరాజు, ముచ్చ గురుప్రసాద్, దాసరి లింగమల్లు పేర్కొన్నారు.




## కారుణ్య నియామకాల కొరకు ముఖాముఖి



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియాలో సోమవారం కారుణ్య నియామకాలకు ముఖాముఖి నిర్వహించారు. మరణించిన ఉద్యోగి వారసుడికి పర్సనల్ విభాగంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు ముఖాముఖి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏరియాలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగి వారసుడికి వారి కుటుంబ సభ్యులు, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. ఉద్యోగం తీసుకోవడానికి అంగీకరించారని, వారి వివరాలు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో డీవైపీఎం పర్సనల్ జి.శ్రీహరి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కె.సాయిస్వరూప్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సింగరేణిలో మహిళలకు బతుకమ్మ పోటీలు నిర్వహణ



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సింగరేణి పాఠశాల ఆవరణలో సింగరేణి సేవా సభ్యులు, ఉద్యోగుల కుటుంబాల మహిళలకు సోమవారం బతుకమ్మ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ సింగరేణి సంస్థ యాజమాన్యం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని జూన్ 5న సింగరేణి సంబురాలు ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా సింగరేణి సేవా సభ్యులు, ఉద్యోగుల కుటుంబాల మహిళలకు బతుకమ్మ పోటీలను నిర్వహించామన్నారు. విజేతలకు జూన్ 5న నిర్వహించే కార్యక్రమంలో బహుమతులు అంద జేస్తామన్నారు. కార్యక్రమంలో డీవైపీఎం జి.శ్రీహరి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, సంఘాల సుధాకర్, న్యాయ నిర్ణేత బొల్లం హేమలత, లక్ష్మి అంజిరెడ్డి, సేవా స్కెటరీ విజయ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కె.సాయిస్వరూప్, సేవా సమితిసభ్యులు సాంబయ్య, కిశోర్ పాల్గొన్నారు.

## రాజమండ్రి మహానాడుకు ఇల్లెందు నేతల హాజరు

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**



రాజమండ్రిలో జరిగిన మహానాడుకు ఇల్లెందు మండల తెలుగు తమ్ముళ్లు హాజరయ్యారు. తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలంకు చెందిన తెదేపా కన్వీనర్ పుట్టా ఉపేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాలలో చైతన్యం తసుకొచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు క్లింటు రోచ్, నూతలపాటి వెంకటేశ్వర్లు, గుల్ల మొగిలి ముదిరాజ్, కొత్వాల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# మల్లాయిగూడెంలో ఎమ్మెల్యే మెచ్చా పర్యటన

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: మండల పరిధిలోని మల్లాయిగూడెం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పర్యటించి సోమవారం బాధితులను పరామర్శించారు. ఆదివారం గాలుల ప్రభావానికి గ్రామంలో ఇళ్ళపై చెట్లు విరిగి పడటం, రేకులు ఎగిరిపోవడం, కరెంట్ స్తంభాలు పడిపోవడం, బేరన్‌లు ద్వంసం కావడంతో బాధితులను పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు.









ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారు. అక్కడే ఉన్న తహశీల్దార్‌కు నష్టపరిహారం అంచనా వేయాలని ఆదేశించారు. బేరన్ వద్ద గాయలు అయిన వారిని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. వచ్చే నెలలో గృహలక్ష్మి పథకం ద్వారా రూ.3లక్షలు ప్రభుత్వం ఇస్తుందని అవి అర్హులైన వారందరికి వచ్చేలా చూస్తానని అన్నారు. మల్లాయిగూడెం, అనంతరం వెళ్ళే రోడ్డు బిటి రోడ్డు కావాలని కోరడంతో వెంటనే ఐటిడిఏ ఎఇ ప్రసాద్‌తో మాట్లాడి అంచనా వేసి ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం మంత్రి, పిఓతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, తహశీల్దార్ విల్సన్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.




## మంగళకరంగా యాగపూజలు ప్రారంభం



దమ్మపేటరూరల్,మే 29 ప్రభాతవార్త : అతి పురాతనమైన 14వ శతాబ్దపు శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో ధ్వజస్థంభ పునఃప్రతిష్ట కార్యక్రమాలలో భాగంగా సోమవారం ఉదయం నుండే పూజలు, యాగాలు మంగళకరంగా ప్రారంభమయ్యాయి. దమ్మపేట పట్టణానికి చెందిన ప్రముఖ వేదపండితులు కామవరపు విజయమారుతీశర్మ ఆధ్వర్యంలో , పాల్వంచ పట్టణ దైవజ్ఞ జ్యోతిష్య రత్న ,శ్రీమాన్ గొడవర్తి సంపత్‌కుమార్ అప్పలాచార్య వారి బ్రహ్మత్వంలో వైభవంగా పూజా కార్యక్రమాలు జరుపుతున్నారు. ఎంతో చరిత్ర గల వైష్ణవ దేవాలయానికి పూర్వపు వైభవం తీసుకురావాలనే సత్సంకల్పంతో ఆలయకమిటీ సభ్యులు పసుమర్తి సత్యనారాయణ తన అనుచర మిత్రబృందంతో గ్రామాల్లో తిరిగి ప్రతిఒక్కరిని భాగస్వాములను చేస్తున్నారు. గ్రామంలోని పెద్దలందరూ ఏకమై శిధిలావస్థలో ఉన్న ఆలయాన్ని పునరుదరించడానికి సంకల్పం చేపట్టారు. ఈ నెల 31 వతేదీన ధ్వజ స్థంభ ప్రతిష్టకు చిన్నజీయర్ స్వామి వారి అనుంగ శిష్యులలో ముఖ్యమైన అహోబిల త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజా చిన్నజీయర్ స్వామి వారు రానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు పాల్గొంటున్నారు.

## 7 గాయత్రీ ఆశ్రమ వార్షికోత్సవ వేడుకలు



దమ్మపేట, మే 29 ప్రభాతవార్త: మండల కేంద్రం దమ్మపేటలో గల శ్రీ గాయత్రీ ఆశ్రమం యొక్క 22వ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో మొదటి రోజు ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రేమసుస్థిర మూర్తిజి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారికి కుంకుమ పూజలు, అలంకరణలను నిర్వహించారు. అదే విదంగా పంచకుండీ గాయత్రీ హోమము జరిపారు. సాయంత్రం భక్తులు హనుమాన్ చాలీసా పారాయణంను భక్తిప్రపత్తులతో నిర్వహించారు. భక్తులు వేడుకలలో పాల్గొని తీర్థప్రసాదాలను అందుకున్నారు.

## ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి:సిపిఎం



అశ్వారావుపేట రూరల్, మే 29 ప్రభాతవార్త: అకాల గాలిదుమారానికి నష్టపోయిన వారికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని మల్లాయిగూడెం గ్రామాన్ని సందర్శించి భారీ గాలులకు నష్టపోయిన గృహాలను, బ్యారన్‌లను పరిశీలించారు. అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ ద్వంసం అయిన గృహ వాసులకు డబుల్‌బెడ్ రూమ్ గృహాలు నిర్మించి ఇవ్వాలని, బ్యారన్‌లు ద్వంసం అయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిపిఎం మండల కార్యదర్శి చిరంజీవి తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

దమ్మపేట, మే 29ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో చోటు చేసుకుంది. జామాయిల్ లోడుతో దమ్మపేట వస్తున్న ట్రాక్టర్ మందలపల్లి సబ్ స్టేషన్ వద్ద లారీని ఢీ కొనడంతో డ్రైవర్ తన్నీరు రాజేష్(35) అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అశ్వారావుపేట తరలించారు.

## పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ ప్రారంభం



అన్నపురెడ్డిపల్లి, మే 29, ప్రభాతవార్త: తెలంగాణా ప్రభుత్వం రైతులకు సబ్సిడీలో అందించే పచ్చిరొట్ట విత్తనాల పంపిణీని సోమవారం సొసైటీచైర్మన్ బోయినపల్లి సుధాకరరావు ప్రారంభించారు. గుంపెన ప్రాథమిక సహకార సంఘంలో జరిగిన ఈ కార్యక్రమంలోఆయన మాట్లాడుతూ జీలుగులు 50 టన్నులు, పిల్లి పెసలు 1 టన్ను అందుబాటులో ఉన్నాయని, మార్కెట్ రేటుకన్నాతక్కులకు ప్రభుత్వం అందించే ఈ పచ్చిరొట్ట విత్తనాలను రైతులు వినియోగించుకోవాలన్నారు. తెలంగాణా ప్రభుత్వంరైతు ప్రభుత్వమని, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అన్ని వర్గాల అభివృద్దే ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు. ఈయన వెంట మండల వ్యవసాయాధికారిణి అనూష, రైతు సమన్వయసమితి మండల కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, సిఇఓ వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు ఉన్నారు.

## మూడురోజుల పాటు రైతు శిక్షణ తరగతులు



అశ్వారావుపేట రూరల్, మే 29 ప్రభాతవార్త: అఖిల భారత కిసాన్ సభ అనుబంధ సంఘం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కమిటీ నేతృత్వంలో జూన్ 14, 15, 16 మూడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు అశ్వారావుపేటలో జరుగుతాయని రాష్ట్ర కమిటీ సభ్యులు కె పుల్లయ్య పిలుపు నిచ్చారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి దేశంలో వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసి కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పేందుకు చూస్తుందని అన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కెసిఆర్ ప్రభుత్వం కూడా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంతపురి చెన్నారావు, తగరం జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా విఓఏ ల అరెస్ట్, విడుదల



దమ్మపేటరూరల్,మే 29 ప్రభాతవార్త : గత 45 రోజులుగా తమ జీతాలు పెరగాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని వేసవి మండుటెండల్లో సైతం నిరసన దీక్ష చేస్తున్న గ్రామదీపికలను స్థానిక పోలీస్ యస్సై రవికుమార్ సోమవారం ముందస్తుగా అదుపులోకి తీసుకొని , మధ్యాహ్న సమయంలో విడుదల చేశారు. హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద విఓఏ ల రాష్ట్ర స్థాయి నాయకులు సమావేశం ఏర్పాటు చేసి వివిద జిల్లాలనుండి భారీగా జనసమీకరణ చేసినట్లు పోలీసులకు సమాచారం ఉండటంతో స్థానికంగా ఉన్న పోలీస్ పరిదిలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా అధుపులోకి తీసుకున్నట్లు యస్సై తెలిపారు. జిల్లాల్లోని అన్ని మండల కేంద్రాలలో కూడా వివోఏ లను అధుపులోకి తీసుకున్నారని అన్నారు. ఇందుకు విఓఏ సంఘం నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అభం శుభం తెలియని ఆడబిడ్డలను పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లడం సరైంది కాదని ఆవేదన చెందారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుకోవడం, అదీకూడా శాంతియుతంగా నిరసన చేయడం ఎలా తప్పవుతుందని అభిప్రాయపడ్డారు. కనీసం ఇంట్లో ఇంటి పనులు కూడా చేసుకోనీయకుండా , చంటటి పిల్లల తల్లులను కూడా వదలకుండా స్టేషన్‌కు పిలిపించారని ఆవేదన చెందారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తీర్చకపోతే మరెవరు తీర్చుతారని, అవికూడా అడగకూడదంటే ఎలా తమ కోర్కెలు ప్రభుత్వం దృష్టికి చేరతాయని ప్రశ్నిస్తున్నారు. కార్యక్రమంలో దాదాపుగా 9 మందిని అధుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

# దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



**కారేపల్లి, ప్రభాతవార్త, మే 29**
జూన్ 2 నుండి 22 వరకు 21 రోజుల పాటు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని ఎంపిడివో చంద్రశేఖర్ అన్నారు. ఎంపిడివో కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014 నుండి జరిగిన సంక్షేమ అభివృద్ధి పథకాలు, ప్రస్తుతం జరుగుతున్న వాటి గురించి ప్రతి శాఖ కార్యక్రమాల ద్వారా ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి శాఖ నిర్వహించే దశాబ్ది ఉత్సవాల లోగో బ్యానర్లను విరివిగా పెట్టాలని వెల్ఫేర్ స్కీంలో బాగంగా కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ రైతుబంధు, రైతుబీమా వంటి సంక్షేమ పథకాలు పెండింగ్‌లో ఉంటే ఈ దశాబ్ది ఉత్సవాల్లో అందజేయాలని కోరారు. జూన్ 3న తెలంగాణ రైతు దినోత్సవం, 4న పోలీసు శాఖ ఆధ్వర్యంలో సురక్షా దినోత్సవం, 5న తెలంగాణ విద్యుత్ దినోత్సవం, 6న పారిశ్రామిక ప్రగతి, 7న సాగునీటి దినోత్సవం, 8న ఊరూరా చెరువుల పండుగ, బతుకమ్మ ఆటలతో పాటు ఇతర ఉత్సవాలను నిర్వహించాలన్నారు. ఇదే క్రమంలో పంచాయతీలలో 15న తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం, రోజువారి కార్యక్రమాలకు సంబందిత శాఖల ద్వారా నిర్వహించటం జరుగుతుందన్నారు. 22న తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఉంటుందన్నారు 21 రోజుల పాటుజరిగే కార్యక్రమాలను ఆయా పంచాయతీలలో తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజల సహకారంతో ఈ ఉత్సవాలను విజయవంతం అయ్యేలా పనిచేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపివో చెరుకుమల్ల శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కోతులపై శంఖారావం పూరించిన గ్రామస్తులు



**కారేపల్లి, ప్రభాతవార్త, మే 29**
గ్రామ పంచాయతీలో కోతుల బెడద తీవ్ర రూపం దాల్చటంతో గ్రామస్తులు ఐక్యంగా ఒకటై కోతులపై శంఖారావం పూరించిన ఘటన సింగరేణి మండలం మాదారంలో సోమవారం చోటుచేసుకుంది. పంచాయతీ పరిధిలో ఇటీవల కాలంలో విపరీతమైన కోతులు అధికమై పంట పొలాలను నాశనం చేయడమేగాకుండా గ్రామంలోని ఇళ్లలో సామానులు, నిత్యావసరాలు ఎత్తుకపోవడంతోపాటు పలువురిపై దాడిచేసాయి. మాదారంకు చెందిన లీలావతి, జాలాది వెంకన్నలపై కోతుల దాడి కారణంగా తీవ్ర గాయాలైన విషయం విదితమే. కోతులను పారదోలే క్రమంలో గ్రామస్తులు, డ్వాక్రా మహిళలు, ఉపాధి హామీ కూలీలు ఇంటికి ఒక్కరు చొప్పున బృందాలుగా విడిపోయి గ్రామంలో తిరుగుతున్న కోతులను రెండు కిలోమీటర్ల మేర పారదోలారు. పలుచోట్ల కోతులు జనంపై ఎదురుదాడికి దిగాయి. గ్రామం పక్కనే మైనింగ్ ఉండటంతో పాటు చెట్ల ప్రభావంతో కోతుల సంఖ్య బారీగా పెరిగింది. గ్రామంలో పలువురు కోతుల దాడిని తట్టుకోలేక ఇంటిచుట్టూ సోలార్ ఫెన్సింగ ఏర్పాటు చేస్తున్నారు కిరాణం షాపులకు వచ్చి వెళ్లే వారిపై కోతులు కవర్లను ఎత్తుకపోవడం గాయపరచడం చేస్తున్నాయి.

## వెంకటేశ్వరరావుకి నివాళి అర్పించిన మదన్‌లాల్



**వైరా, మే29,ప్రభాతవార్త:**
వైరా మండలం పూసలపాడు గ్రామంలో ఇటీవల చుక్కలపల్లి వెంకటేశ్వరరావు మరణించారు. సోమవారం జరిగిన దశదిన కార్యక్రమంలో పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ చుక్కలపల్లి వెంకటేశ్వరరావు చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను మదన్‌లాల్ పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మేదరమెట్ల రాము, మాదినేని ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, కిలారి కిరణ్‌కుమార్, పారుపల్లి నాగం తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మన్‌ను కలిసిన బిఆర్ఎస్ యూత్ నాయకులు

**ములుగు, మే 29, ప్రభాతవార్త :**
ఇటీవల నూతనంగా నియమితులైన బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన కోగిల మహేశ్, బాడిశ నాగ రమేష్‌లు సోమవారం హన్మకొండలో బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తమపై ఎంతో నమ్మకంతో యూత్ అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ములుగు జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలిపారు. ఉద్యమకారులను గుర్తించే పార్టీ ఏదైనా ఉందంటే అది బిఆర్ఎస్ పార్టీయే అని, ప్రతి నాయకుడు కార్యకర్తలను కలుపుకొని పోవాలని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలో ములుగు గడ్డమీద గులాబీ జెండా ఎగురవేసే దాకా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని తెలిపారు. ఈ కర్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, కొత్తగూడ మండల పార్టీ అధ్యక్షులు వేణు, ములుగు మండల యూత్ అధ్యక్షులు బైకాని సాగర్, మంగపేట యూత్ అధ్యక్షులు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో సీట్లు సాధించిన సిపిఎస్ పాఠశాల విద్యార్థులు



**వైరా, మే29,ప్రభాతవార్త:**
సిపిఎస్ వైరా గుట్టబడి విద్యార్థులు గురుకులంలో సీట్లు సాధించారు. సోమవారం కామన్ ఎంట్రెన్స్ పరీక్ష ఫలితాల్లో సిపిఎస్ వైరా గుట్టబడి పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొత్తం 37 మంది పరీక్షకు హాజరు కాగా 35మంది కోరుకున్న పాఠశాలల్లో సీట్లు దక్కించుకున్నారు. వంద మార్కుల పేపర్ పరీక్షకు హాజరు కాగా ఎక్కువ మంది విద్యార్థులు 80కి పైగా మార్కులు సాధించారు. ఈ సంతోషాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగబత్తిని భాస్కర్‌రావు, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ గుడిమళ్ల నాగేశ్వరరావు విజేతలైన విద్యార్థులకు స్వీట్లు తినిపించి పండుగ చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులకు స్వీట్లు తినిపించి అభినందించారు.




## బాధిత కుటుంబానికి వితరణ



**కారేపల్లి, ప్రభాతవార్త, మే 29**
సింగరేణి మండలం గుంపెళ్లగూడెంకు చెందిన వాంకుడోతు శాంతి ఇల్లు ఇటీవల గాలిదుమారానికి కూలిపోవడంతో బాదిత కుటుంబానికి పలువురు ఉద్యోగులు రూ. 5వేలను వితరణగా సోమవారం అందజేసారు. బాదిత కుటుంబాలకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎంప్లాయీస్ ఫోరం నేతలు తెలిపారు. ప్రభుత్వం బాదిత కుటుంబానికి గృహలక్ష్మీ పథకం ద్వారా ఇల్లు మంజూరి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వీరన్న, వీరభద్రం, జి శంకర , బి శివ, ఎ వీరు, బి వెంకటేష్, బి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నేతలు



**కారేపల్లి, ప్రభాతవార్త, మే 29**
కారేపల్లికి చెందిన దామర్ల వెంకటేశ్వర్లు బుజ్జమ్మల కూతురు హరినేత్రిక సందీప్ వివాహ వేడుకలకు బిఆర్ఎస్ నేతలు సోమవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సంత చైర్మన్ అడ్డగోడ అయిలయ్య, మాజీ బిఆర్ఎస్ ప్రదాన కార్యదర్శి అజ్మీర వీరన్న, సర్పంచ్ బానోతు శంకర్, వాంకుడోతు నరేష్, ఆదెర్ల గోవిందు, ఆదెర్ల రామారావు, చీకుర్తి రవీందర్, జూపల్లి రాము, లక్ష్మణ్, సింగరేణి ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్పాహారం అందజేత



**వైరా, మే29,ప్రభాతవార్త:**
లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా వారి ఆధ్వర్యంలో ధాత ఎంజెఎఫ్ లయన్ డాక్టర్ కె.సత్యనారాయణరెడ్డి, డిస్ట్రిక్ట్ కోర్ క్యాబినెట్ మెంబర్ దంపతులు ధాతృత్వంతో డాక్టర్ భూమాత కృష్ణమూర్తి, సాకేత్ కృష్ణ హాస్పిటల్ నందు గల పేషెంట్లకు ప్రజలకు రోహిణికార్తె సందర్భంగా ప్రజలకు ఉచితంగా మీల్స్ ఆన్ వీల్స్‌లో భాగంగా సోమవారం మజ్జిగ ప్యాకెట్లు సుమారు 200 మందికి అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, విడిజి2ఈ నంబూరి మధుసూదన్‌రావు, రీజనల్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్‌రావు, డాక్టర్ భూమాత కృష్ణమూరినత, డాక్టర్ సతీష్‌కుమార్, డాక్టర్ ఆశాజ్యోతి, చింతలపూడి వెంకటేశ్వరరావు, రాయల కృష్ణారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతారణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**-దశాబ్ది కాలంలో జరిగిన అభివృద్ధి అన్ని శాఖలు గ్రామాలలోని ప్రజలకు వివరించాలి**
**-నియోజకవర్గ స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే**





*సత్తుపల్లి, ప్రభాతవార్త :*

రాష్ట్ర అవతరణ ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జూన్ 2వ తేదీ నుండి 21వ రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించాలని ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సూచించారు. జూన్ 2వ తేదీ నుండి 22వ తేదీ వరకు రోజు వారీ చేపట్టాల్సిన కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిందని ఈ ఉత్సవాలు ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్డ్ ప్రకారం నియోజకవర్గంలో ఆయా గ్రామాలలో 21 రోజుల పాటు దూందాం కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆయా ప్రభుత్వ శాఖల వారీగా గ్రామాలలో ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అధికారులకు సూచించారు. సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో సోమవారం దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ బొజ్జ రామానుజం, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కోసంపూడి మహేష్, ఆత్మకమిటీ చైర్మన్ వనమా వాసు, తహసిల్దార్ పీ.శ్రీనివాసరావు, మున్సిపల్ కే.సుజాత, జేవీఆర్ కిష్టారం ప్రాజెక్టు అధికారులు, ఎస్.వెంకటాచారి, ఎం.వీ.నర్సింహారావు, సీ.ఐ టీ.కరుణాకర్, ప్రభుత్వ ఆసుపత్రి ఏరియా సూపరింటెండెంట్ వైద్యులు వెంకటేశ్వర్లు, భాస్కర్‌నాయక్, ఎక్సైజ్ సీ.ఐ రాంప్రసాద్, సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి ఎంపీపీలు జగ్గా హైమావతి శంకర్‌రావు, పగట్ల వెంకటేశ్వరరావు, లక్కినేని అలేఖ్య, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కే రఫీ, మల్లూరు అంకం రాజు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వల్లభనేని పవన్, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, వీరపునేని రాధికాబాబి, షేక్ ఛాంద్‌పాషా, గ్రాండ్ మౌలాలి, నియోజకవర్గ స్థాయి అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యక్రమానికి హాజరయ్యారు.

# దేశానికే ఆదర్శం తెలంగాణ రాష్ట్రం

*రామన్నపేట, మే29 ప్రభాతవార్త*

గత 10ఏండ్లలో అన్ని రంగాల్లో పురోగతి సాధించి దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. రామన్నపేట-చిట్యాల ప్రధాన రహదారిలో గల స్థానిక నలందా జూనియర్ కళాశాల నుండి సిరిపురంకు వెళ్ళే రహదారి వరకు సుమారు 9కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. అనవతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ పాలనలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు అన్ని రంగాల్లో అబివృద్ధి చెందాయని, కళ్యాణలక్ష్మి, మిషన్‌భగీరథ, మిషన్‌కాకతీయ, 24గంటల విద్యుత సరఫరా, రైతుబంధు, రైతుభీమా, అన్నిరకాల పింఛన్లు లాంటి బృహత్తరమైన పథకాలను ప్రవేశపెట్టి ప్రజల అభిమానాలను చూరగొన్నాడని తెలిపారు. ఒకప్పటి పాలపనకు ఇప్పటి కే.సీ.ఆర్ పాలనకు ఎంతగానో తేడా ఉందని, ఎన్నో ఏళ్ళుగా జరగని అభివృద్ధి బీఆరెస్ పాలనలో ప్రజలు చూస్తున్నారని, మళ్ళీ తిరిగి మూడోసారి కూడా బీఆరెస్ పాలననే ప్రజలు కోరుకుంటున్నారని వివరించారు. నకిరెకల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఎంతో శ్రమిస్తున్నారని ఈ ప్రాంత అభివృద్ధికి అధిక నిధులు వెచ్చిస్తుందని, కొందరు ప్రతిపక్షాలు బీఆరెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి తట్టుకోలేక అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి నరేంద్రమోడి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, కే.సీ.ఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని వారి పాలనలో ఉన్న గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్ లాంటి డబుల్ ఇంజన్ సర్కార్‌లో తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ఏ ఒక్క పథకం కూడా ప్రవేశపెట్టలేక పోయారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నాయకులు కే.సీ.ఆర్‌ను విమర్శించడం తప్ప ప్రజల స oక్షేమం పట్టదని, ఇలాంటి వారు ఏముఖం పెట్టుకుని ప్రజల వద్దకు వెళతారని ప్రజలు వారిని చీదరించుకుంటున్నారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ డీ లిమిటేషన్‌లో భాగంగా నియోజవర్గం కోల్పోయిన ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ఆలేరు ప్రాంతానికి తరలించిన పీ.ఆర్ డీ.ఈ కార్యాలయాన్ని తిరిగి మండల కేంద్రానికి తీసుకువచ్చినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ ఆశీర్వాదంతో మంత్రి జగదీశ్వర్‌రెడ్డి సహకారంతో రామన్నపేట మండల అభివృద్ధికి కోట్లాది రూపాయలు మంజూరవుతున్నాయని సుమారు 9కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్నట్లు, కే.సీ.ఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ఇక్కడి ప్రాంత ప్రజలకు అంధించాలని బంగారు తెలంగాణలో భాగస్వాములుగా ఉండాలనే బీఆరెస్‌లో చేరానని అనుకున్నట్లుగానే ఈ ప్రాంత డెవలప్‌మెంట్ అవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బడుగుల లింగయ్యయాదవ్, జిల్లా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, జెడ్.పి.టీ.సి పున్న లక్ష్మీజగన్‌మోహన్, ఎం.పి.పి కన్నెబోయిన జ్యోతి, సింగిల్‌విండో చైర్మన్ నంధ్యాల భిక్షంరెడ్డి, బీ.ఆరెస్ మండల అద్యక్షులు మందడి ఉదయ్‌రెడ్డి, సర్పంచులు గుత్తా నర్సింహారెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, రేఖ యాదయ్య, కడమంచి సంధ్యస్వామి, ఎం.పి.టీ.సిలు తిమ్మాపురం మహేంధర్‌రెడ్డి, వేమవరం సుధీర్‌బాబు, కో-ఆప్షన్ సభ్యులు ఎం.డి ఆమేర్, మార్కెట్ వైస్‌చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మండల అద్యక్షులు బొక్కా మాధవరెడ్డి, పార్టీ మండల కార్యదర్శి పోచ బోయిన మల్లేశం, పట్టణ అద్యక్షులు పోతరాజు సాయి అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## ఎంసెట్ ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

*కల్లూరు, మే 29, ప్రభాతవార్త*

2022-23 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంసెట్ ఫలితాలలో మంచి ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కుతుంబాక శ్రీనివాసరావు తెలిపారు. 20 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 18 మంది ఉత్తీర్ణత సాధించారు. షేక్ యాస్మిన్ ఏజీబిఎస్‌సిలో యం. సతీష్, హార్టికల్చర్ విభాగంలో సీటు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ



సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు షేక్ అతహర్ అలీ, కె. కిరణ్‌కుమార్, బి. వీరభద్రం, కె. వరలక్ష్మి, జేవిఎల్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.




## బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్ దిష్టిబొమ్మ దహనం




*తల్లాడ, మే 29, ప్రభాతవార్త*

భారత రేజ్లర్ల అక్రమ అరెస్టును ఖండించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ, ప్రగతి శీల మహిళా సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా, ప్రగతిశీల మహిళా సంఘం తల్లాడ మండల అధ్యక్షురాలు గొడ్ల పుల్లమ్మలు మాట్లాడుతూ బిజేపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నా ప్రధాని నరేంద్ర మోడి ఈ విషయంపై స్పందించకపోవడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. రేజ్లర్లను అత్యంత దారుణంగా మహిళలని గౌరవం లేకుండా ఈడ్చుకెళ్ళి అరెస్టు చేయటం ప్రజాస్వామాన్ని ఖూనీ చేయటమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె. జాని, నారమ్మ, రాజరత్నం, రెడ్డి, గొడ్ల భారతి, నారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమాల ద్వారానే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



*తల్లాడ, మే 29, ప్రభాతవార్త*

ఉద్యమాల ద్వారానే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ ప్రోగేసివ్ టీచర్స్ ఫెడరేషన్ తల్లాడ మండల ప్రధాన కార్యదర్శి ఆకుల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రోగేసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం తల్లాడలో మండల వనరుల కేంద్రం వద్ద ఉపాధ్యాయులు ఉత్సాహంగా జరిపారు. మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సీనియర్ కార్యకర్త, టిపిటిఎఫ్ ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యులు దాళంశెట్టి శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు వి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలను చేపట్టాలని, జూన్ నెలలో పాఠశాలలో ప్రారంభమయ్యే నాటికి కొత్త పాఠశాలల్లో ఉపాధ్యాయులు చేరే విధంగా వేగంగా సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించటం ద్వారా చొరవ తీసుకుని కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ✓ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆకులు నాగేశ్వరరావు, ఉపాధ్యాక్షులు వి. వెంకటేష్, మండల శాఖ కార్యదర్శి కె. అనంత రాములు, జే. మహేష్, ఏ. వెంకటేశ్వరరావు, వెంకటప్పయ్య, ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

## సంభాని నేతృత్వంలో కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

*కల్లూరు, మే 29, ప్రభాతవార్త*

సత్తుపల్లి నియోజకవర్గంలో 51వ రోజు హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా సోమవారం కల్లూరులో శాంతి నగర్ నుండి కప్పలబంధం రోడ్డు వరకు మాజీ మంత్రి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించగా కాంగ్రెస్ శ్రేణులు కదం తొక్కారు. సంభాని కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుర్గా ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసి కార్యదర్శి కొత్తా సీతారాములు, పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, గోళ్ళ అప్పారావు, కొర్రపాటి సాల్మన్‌రాజు, శివ వేణు, చెలికాని రాజబాబు, ఎంపిటిసి మాదిరాజు లక్ష్మణరావు, మాజీ ఎంపటిసి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల నిర్మాణాలకు బూసిరెడ్డి పౌండేషన్ విరాళాలు

*హాలియా, ప్రభాతవార్త. మే 29:* బుసిరెడ్డి పౌండేషన్ అధ్వర్యంలో పౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి అనుముల మండలం హజారీగూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం, 1,05,116లు, పేరూరు గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ చెన్నకేశవ స్వామి అలయ నిర్మాణంలో అల మొదటి ద్వారంకి అయ్యే



ఖర్చును సోమవారం విరాళంగా అందజేశారు. అదే విధంగా మదారిగూడెం గ్రామానికి చెందిన మామిడి వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో 10వేలు, హజారీగూడెం గ్రామానికి చెందిన కొండేటి సైదులు 10వేలు, పురం



హరితకి 10వేలు, సంకటి పెద్ద మల్లయ్యకి 10వేలు రూపాయల అర్ధిక సహాయం అందజేశారు. అనంతరం పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు అర్ధికంగా సహాయం చేయడానికి బుసిరెడ్డి పౌండేషన్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మునుముందు మరెన్నో సేవా కార్యక్రమాలను చేపట్టి నిరుపేదలకు అసరాగా ఉంటానని పేర్కొన్నారు. అనంతరం అయా గ్రామాల అయాల కరపత్రాలను అవిష్కరించారు. కార్యక్రమంలో అనుముల మండల ఎంపీపీ సుమతిపురుషోత్తం, ఎన్‌అర్ఐ కొంపల్లి శ్రీనివాస్, పెద్దవూర ఎంపీపీ సలహాదారులు చెన్ను సుందర్‌రెడ్డి, యడవల్లి దిలీప్‌రెడ్డి, సుదారాణినాగరాజు, వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సీఐ అంజనేయులు, ఎన్నమల్ల సత్యం, జమీన్‌జలీల్‌ఫాషా, ఈర్ల రామకృష్ణ, అదాసు విక్రమ్, మోహన్‌నాయక్, పసుల ప్రసాద్, మనాది పురుషోత్తం, షేక్ మక్బూల్, జానీపాషా,



మన్నెం వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, జానపాటి బుగ్గయ్య, కుంటిగొర్ల శ్రీనివాస్, శీలం శ్రీనివాస్, వెంకన్న, పుల్లయ్య, శీలం రామయ్య, ప్రసాద్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనాధ్, నాగార్జునరెడ్డి, బుర్రి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



*నేలకొండపల్లి, మే 29 ప్రభాతవార్త:* రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపలి ్ల ఎంపిడివో కే.జమలారెడ్డి వెల్లడించారు. నేలకొండపలి ్ల పిహెచ్‌సి ఆధ్వర్యంలో సోమవారం అప్పలనర్సింహపురం గ్రామం నందు కంటి వెలుగు శిభిరంను ఆగ్రామ సర్పంచ్ కర్లపూడి గురవయ్య ప్రారంభించారు. గ్రామంలో నేటి నుంచి 9వ తేదీ వరకు కంటి వైద్య శిభిరం నిర్వహించనున్నందున ఈ అవకాశంను ప్రజలు వినియోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్ల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్, కంటి వెలుగు డాక్టర్ మణిబాబు, ఉపసర్పంచ్ కొండపలి ్ల పాపారావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్.అస్మాకౌసర్, పిహెచ్‌ఎన్ చావ దుర్గ, ఎంపిహెచ్‌ఇవోలు వీరన్న, చంద్రశేఖర్, పిఎంవో వీణ, వైద్య సిబ్బంది ఎంఎల్‌హెచ్‌పి ఉమామహేశ్వరీ, ఏఎన్‌ఎం సంధ్యారాణి, ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

*కామేపల్లి, మే 29 ప్రభాతవార్త:* ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాదావత్ శ్రీనుప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం పొద్దుటూరి అనంతరాములు అధ్యక్షతన కామేపల్లిలోని భాగం నాగయ్య మీటింగ్ హాల్‌లో సోమవారం నిర్వహించారు.సమావేశంలో బాదావత్ శ్రీను మాట్లాడుతూ....ఉపాధి పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలైన మంచినీళ్ళు, టెంట్లు,మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని,పనిముట్లు ప్రభుత్వమే ఇవ్వాలని కోరారు.ప్రతి కూలీ కుటుంబానికి ప్రతినెల రూ.10వేలు ఇవ్వాలని అన్నారు.బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చాక ఉపాధికి నిధులు తగ్గిస్తూ కఠిన నిబంధనలను అమలు చేస్తునందున వెనక్కి తీసుకోవాలని కోరారు.గతంలో ఇచ్చిన సమ్మర్ అలవెన్సును తిరిగి పునరుద్దరించాలని, ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.5లక్షలు భీమా కల్పించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉపాధికి కేరళ తరహాలో రూ.5వేల కోట్లు కేటాయించి విద్య, వైద్యం బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవాలన్నారు.ప్రతి కూలీకి రోజు రూ.600లు ఇవ్వాలని, సంవత్సరంలో 200రోజులకు పెంచాలని అన్నారు.ఉపాధి సమస్యల పరిష్కారం కోసం జూన్ 5న కలెక్టరేట్ల ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సంఘం మండల కమిటీ సభ్యులు గుగులోత్ మంగీలాల్, బోడా శంకర్, లావుడ్యా బావ్‌సింగ్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## 20 మంది కార్మికులకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ



*నేలకొండపల్లి, మే 29 ప్రభాతవార్త:* ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసవి క్లబ్ గవర్నర్ దోసపాటి వెంకటేశ్వరరావు దంపతుల వివాహ వార్షికోత్సవం, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ, స్దానిక వర్తక సంఘం అధ్యక్షుడు, మండల కాంగ్రెస్ నాయకుడు రేగూరి హనుమంతరావు జన్మదినోత్సవంను పురస్కరించుకుని సోమవారం నేలకొండపలి ్ల నందు వాసవి క్లబ్ వనిత భక్తరామదాసు, వాసవి క్లబ్ 2020, వాసవి కపుల్స్, గ్రేటర్ నేలకొండపల్లి , రాజేశ్వరపురం క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆయా క్లబ్‌ల ప్రతినిధుల సమక్షంలో 20 మంది కార్మికులకు బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు, ఇద్దరు పేద మహిళలకు 25 కేజీల చొప్పున 50 కేజీల బియ్యంను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఉమ్మడి జిల్లా వైస్ గవర్నర్, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, వాసవి క్లబ్ వనిత భక్తరామదాసు నేలకొండపల్లి అధ్యక్షులు దోసపాటి ఉషారాణి, వాసవి క్లబ్ 2020 అధ్యక్షులు తెల్లాకుల వెంకటేశ్వరరావు, వాసవి కపుల్స్ నేలకొండపలి ్ల అధ్యక్షుడు పసుమర్తి గురునాధం, గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షుడు కొత్త సోమశేఖర్, రాజేశ్వరపురం క్లబ్ అధ్యక్షుడు కందుకూరి సోమశేఖర్, రీజియన్ సెక్రటరీ కొత్త రాణి, జోన్ చైర్మన్స్ కొత్త కరుణ, షరాబు పవన్, సెక్రటరీ పసుమర్తి శ్రీనివాస్, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మోదీతోనే భారతదేశ అభివృద్ది సాధ్యం

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శృతి

*రామన్నపేట, మే29 ప్రభాతవార్త* ప్రదాని నరేంద్ర మోదీతోనే దేశ అబివృద్ధి సాద్యమని బి.జె.పి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బంగారు శృతి తెలిపారు. స్దానిక జె.పి గార్డెన్‌లో సోమవారం నిర్వహించిన బి.జె.పి జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆమె ముఖ్య అతిదిగా విచ్చేసి మాట్లాడుతూ మోదీ హయాంలోనే అభివృద్ధి దిశ దశ పూర్తిగా మారిపోయిందని, కేంద్రం అందిస్తున్న నిధులతోనే తెలంగాణలో అబివృద్ధి పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి మోదీ 9సంవత్సరాల పాలన పూర్తైన సందర్భంగాఈ నెల 30న ఐదు విభాగాలుగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, తెలంగాణలో బీఆరెస్ ప్రభుత్వానికి చాలా వ్యతిరేకత ఉందని, కే.సీ.ఆర్ పాలన పూర్తిగా అవినీతిమయంగా మారిందన్నారు. కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ఓటు బ్యాంకును పెంచాలని, బండి సంజయ్ నాయకత్వంలో తెలంగాణలో బి.జె.పి జెండా ఎగురవేయడం ఖాయమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అద్యక్షులు పి.వి శ్యాంసుందర్, నాయకులు కాచం వెంకటేశ్వర్లు, గూడూరు నారాయణరెడ్డి, దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, పాశం భాస్కర్, నల్ల నర్సింగరావు, నకిరెకంటి మొగులయ్య, తాటిపాముల శివకృష్ణగౌడ్, గర్దాసు సురేష్, కన్నెగంటి వెంకటేశ్వరాచారి, నకిరెకంటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.




## రాజ్యాంగం కోసం ఎస్సీలు అందరూ ఐక్యం కావాలి



*నేలకొండపల్లి, మే 29 ప్రభాతవార్త:* భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ఎస్సీలు అందరూ ఐక్యం కావాలని కేవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు సత్యనారాయణ పిలుపునిచ్చారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగాన్ని రూపుమాపాలని మనువాదులు కుట్ర చేస్తున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. నూతన పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి భారత రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడంను ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాలని ఆయన అన్నారు. సోమవారం కోనాయిగూడెం, అమ్మగూడెం, కొరట్లగూడెం, ఆచార్లగూడెం, ఆరెగూడెం గ్రామాలలో కేవిపిఎస్ ఆధ్వర్యంలో ఎస్సీల స్దితిగతుల పై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కేవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు సత్యనారాయణ, జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావులు మాట్లాడుతూ 75ఏళ్ళ స్వతంత్ర్య భారతదేశంలో నేటి వరకు ఎస్సీల స్దితిగతులలో ఏమాత్రం మార్పు రాలేదని, అభివృద్దిలో దళితులు ఆమడ దూరంలో ఉన్నారని వారు అన్నారు. ప్రతి కుటుంబానికి దళితబంధు పధకం ఇవ్వాలని, నిరుపేదలైన ప్రతి ఒక్కరికి బ్యాంక్ రుణాలు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కేవిపిఎస్ అధ్యక్షుడు రామ్మూర్తి, నాయకులు బొడ్డు ఆంజనేయులు, బొడ్డు ఉపేంద్ర, వేణు, కిషోర్, భాస్కర్, నవీన్, అక్రమ్, సురేష్, ప్రకాష్, పెద్దపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించండి



*నేలకొండపల్లి, మే 29 ప్రభాతవార్త:* ఉపాధి కూలీల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేవి రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సోమవారం నేలకొండపలి ్ల సమీపంలోని బైరాగిగుట్ట వద్ద ఉపాధి పనులు చేస్తున్న కూలీల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేవి రామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి వంద రోజులు పనులు కల్పించాలని, కూలీలు పనులు చేసే ప్రదేశంలో తగిన మౌలిక వసతులు కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన సమ్మర్ అలవెన్స్‌లు మంజూర్ చేయాలని, జీవో నెంబర్ 333ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షురాలు మున్నంగి లక్ష్మీ, భద్రమ్మ పాల్గొన్నారు.

## కొత్తపల్లి దంపతులకు ఘన సత్కారం

*కామేపల్లి, మే 29 ప్రభాతవార్త :* కవి,కామేపల్లి పిహెచ్‌సిలో ఫార్మాశిస్టుగా పనిచేస్తున్న కొత్తపల్లి కృష్ణారావు దంపతులను ఘనంగా సత్కరించారు.జాతీయ స్దాయిలో షిర్డిలోని నారాయణ బాబా ఆశ్రమంలో 165మంది కవులు, రచయితలు, కళాకారులతో నృత్యపోటీలు, భక్తి గీతాలు, కవి సమ్మెళనాలు, పల్లకి మహోత్సవం వంటి కార్యక్రమాలు మూర్తి, శ్రీదేవి, కవి శ్రుజామి, రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.కవి సమ్మెళనంలో భాగంగా కొత్తపల్లి కృష్ణారావు "విశ్వమహా యోగి రాజువు నీవు" అన్న కవితను వినిపించారు.కొత్తపల్లి రూప తానే వ్రాసిన రావాలని ఉంది.షిర్డీకి అన్న పాటను పాడి కవి సమ్మెళనం నిర్వాహకులు, నంది అవార్డు గ్రహీత

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పువ్వాడ



అశ్వాపురం,మే29,ప్రభాతవార్త.

మండలంలో పలు అభివృద్ధి పనులకు సోమవారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్,ప్రభుత్వవిప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు శంకుస్థాపనలు చేశారు.నెల్లిపాకబంజర నుండి మణుగూరు వెళ్లే రహదారిలో రాళ్ళవాగుపై 1.80కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న హైలెవల్ వంతెనకు,తుమ్మలచెరువు లోతువాగుపై 5కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న హైలెవల్ వంతెనకు,గొందిగూడెం ఇసుకవాగుపై 7కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న హైలెవల్ వంతెనకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా గొందిగూడెంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ తెలంగాణ సమాజాన్ని అన్నిరంగాలలో అభివృద్ధిచేస్తున్న కేసీఆర్‌ను గద్దెదించుతామని విర్రవీగుతున్న వారికి చురకలు అంటించారు.ఏం చూసుకొని ఎగిరి పడుతున్నావని,అభివృద్ధి నిరోధకుడివి నీలాంటి వారికి సరైన సమయంలో ప్రజలే బుద్ధి చెపుతారన్నారు.మారుమూల ప్రాంతాల్లో రేగా చేస్తున్న అభివృద్ధిని ప్రశంసించారు.సమైక్యపాలనలో సాధ్యంకాని పనులు నేడు సుసాధ్యం అవుతున్నాయన్నారు. రేగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయని,కేసీఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, పోడుభూములకు కేసీఆర్ శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడిఖమ్మం డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,గ్రంధాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,అడిషనల్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్,స్థానిక బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా దశాబ్ది వేడుకలు నిర్వహించాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతికుమారి**

కొత్తగూడెం, మే 29 – ప్రభాతవార్త:

పండుగ వాతావరణంలో వైభవోపేతంగా దశాబ్ది వేడుకలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలోనుంచి కలెక్టర్ అనుదీప్ పాల్గొన్నారు. 2 నుంచి 22వ తేదీ వరకు దశాబ్ది వేడుకల్లో మన ప్రగతి చాటే విధంగా ఘనంగా నిర్వహించాలని ఆమె సూచించారు. రైతు దినోత్సవం, ఊరూరా చెరువుల పండుగ నిర్వహణ పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపిసూనత ప్రణాళికత యారు చేసుకోవాలన్నారు. రైతు దినోత్సవం నాడు జిల్లాలో ఉన్న రైతు వేదికల్లో వేడుకలు జరగాలని, ప్రతీ గ్రామం నుంచి రైతులను డప్పులతో ఘనంగా పండుగ వాతావరణంలో రైతు వేదికలకు తీసుకొని రావాలని, అక్కడ ప్రభుత్వం ప్రతీ రైతుకు కల్పించిన సౌకర్యాలు, అందించిన సహాయంపై తెలియజేయాలని అన్నారు. భోజన ఏర్పాట్లు ఉండాలని, జూన్ 8న ఊరూరా చెరువుల పండుగ సందర్భంగా గ్రామాల్లో ఉన్న చెరువు వద్ద బతుకమ్మ, బోనాలతో సాంస్కృతిక కార్యక్రమాలు, కట్ట మైసమ్మ పూజ, భోజనాలు పకడ్బందీగా జరగాలని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... 2వ తేదీన ప్రగతి మైదానంలో అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి కలెక్టరేట్ ప్రాంగణంలో వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో అన్ని శాఖల ద్వారా సాధించిన ప్రగతిని వివరించేలా పకడ్బందీగా దశాబ్ది వేడుకలను నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వాడవాడలా దశాబ్ది వేడుకలు జరగాలి

**- అధికారులను ఆదేశించిన కలెక్టర్ అనుదీప్**

కొత్తగూడెం, మే 29 – ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు వాడవాడలా ప్రతీ రోజు ఒక పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై పరిశ్రమలు, అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జూన్ రెండో తేదీన ఉదయం 9 గంటలకు కొత్తగూడెం పట్టణంలోకి ప్రగతి మైదానంలో అమరవీరుల స్థూపానికి నివాళులర్పించే కార్యక్రమం ఉంటుందని, తదుపరి 9 గంటలకు ఐడీవోసీ కార్యాలయంలో జాతీయ పతాకా విష్క రణ ఉంటుందని అన్నారు. తదుపరి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అతిథి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారని అన్నారు. తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలపై కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, అన్నారు. సభా ప్రాంగణంలో మంచినీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలన్నారు. ఐడీవోసీ కార్యాలయం బయట ఉన్న కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేయాలన్నారు. గ్రామం, మండలం, జిల్లా స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను, ప్రధాన కూడళ్లను సిరీస్




బల్బులతో అందంగా విద్యుదీపదకరించాలని చెప్పారు. రోజువారీ కార్యక్రమాలను విజయవంతం నిర్వహించేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆహ్వానాలపై అధికారులు దశాబ్దిన ఉత్సవాల లోగోను వాహనానికి వెనుక ముందు అంటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సింగరేణి, కేటీపీఎస్, బీపీఎల్ అధికారులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి పువ్వాడ, రేగా



మణుగూరు, ప్రభాతవార్త, మే 29:

మణుగూరు పట్టణానికి చెందిన కుడితిపూడి వెంకటేశ్వర్లరావు తల్లిదండ్రులు కుడితిపూడి సాంబశివరావు, పాపమ్మలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందంతో సోమవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావులు తన నివాసానికి వెళ్లి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, దండా రాధాకృష్ణ, కందిమల్ల నర్సింహారావు, చెన్నకేశవులు, మాధవి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

